Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, ఆగస్టు 12, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## మరో 476 రాజకీయ పార్టీల రద్దు : ఈసీ నిర్ణయం

న్యూఢిల్లీ: చట్టబద్ధమైన నిబంధనలను ఉల్లఘించే రాజకీయ పార్టీలపై చర్యల్లో భాగంగా దేశ వ్యాప్తంగా మరో 476 రాజకీయ పార్టీల గుర్తింపు రద్దు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. వీటిలో తెలుగు రాష్ట్రాల్లోని మరో 26 పార్టీలు కూడా ఉన్నాయి. తొలి జాబితాలో 334పార్టీలను రద్దు చేసిన ఈసీ తాజాగా రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల వారీగా రెండో జాబితాను సోమవారం విడుదల చేసింది. ఇందులో ఏపీలోని 17, తెలంగాణలోని 9 పార్టీలు ఉన్నాయని పేర్కొంది.




# 'ఇండియా' కూటమి ఎంపీల నిరసన

### పార్లమెంట్ నుంచి ఈసీ కార్యాలయానికి బయలుదేరిన విపక్ష నేతలు

### ర్యాలీకి అనుమతి లేదంటూ మధ్యలోనే అడ్డుకొని అరెస్టు చేసిన పోలీసులు



న్యూఢిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)తోపాటు దేశ వ్యాప్తంగా ఓటర్ల జాబితాల్లో అక్రమాలు, ఓట్ల చోరీ, గత లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్‌పై విపక్ష 'ఇండియా' కూటమి పోరుబాట పట్టింది. ఓట్ల చోరీని వెంటనే ఆపాలని, 'ఒక్కరికి ఒక ఓటు' అనే విధానాన్ని పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా ప్రతిపక్ష ఎంపీలు సోమవారం దేశ రాజధానిలో ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శిస్తూ భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. తెల్లటోపీలు ధరించి పార్లమెంట్ మకరద్వారం నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయలుదేరిన 'ఇండియా' కూటమి ఎంపీలను పోలీసులు మధ్యలోనే అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ర్యాలీకి అనుమతి లేదంటూ పీటీఐ భవనం ఎదుట పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను పక్కకు తొలగించేందుకు ఎంపీలు ప్రయత్నించారు. కేవలం 30 మందిని అనుమతిస్తామని పోలీసులు చెప్పగా, ఎంపీలు అంగీకరించలేదు. ఎన్నికల సంఘానికి విజ్ఞాపన పత్రం అందజేయడానికి శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న తమను అడ్డుకోవడం ఏమిటని మండిపడ్డారు. కొందరు రోడ్డుపై బైఠాయించి, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా బిగ్గరగా నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని హత్య చయడం ఆపాలన్నారు. మహిళా ఎంపీలు మహువా మొయిత్రా, సాగరికా ఘోష్, సుస్మితా దేవ్, సంజనా జాతవ్, జోతిమణితోపాటు సమాజ్‌వాదీ పార్టీ సభ్యుడు అఖిలేష్ యాదవ్ బారికేడ్లపైకి ఎక్కారు. ఎన్నికల సంఘం తీరుపై నిప్పులు

(మిగతా 2వ పేజీలో)

### రాజకీయ పోరాటం కాదు: రాహుల్

ఇది రాజకీయ పోరాటం కాదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తేల్చిచెప్పారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే పోరాటం ప్రారంభించామని స్పష్టంచేశారు. నిరసన ర్యాలీ సందర్భంగా ఆయన మాట్లాడారు. చట్ట ప్రకారం ఒక్కరికి ఒక ఓటు మాత్రమే ఉండాలన్నారు. అక్రమాలు, అవకతవకలకు తావులేని స్వచ్ఛమైన, స్పష్టమైన ఓటర్ల జాబితా కోసం ఉద్యమిస్తున్నామని ఉద్ఘాటించారు. ఎన్నికల్లో జరుగుతున్న అక్రమాల గురించి ప్రజలందరికీ తెలుసని చెప్పారు. ఎన్నికల సంఘం దీనిపై స్పందించడం లేదని నిలదీశారు. గత ఎన్నికల్లో దేశమంతటా జరిగిన రిగ్గింగ్‌పై త్వరలో బాంబు పేలుస్తానని రాహుల్ మరోసారి వెల్లడించారు. ఎన్నికల సంఘం కోరుతున్నట్లుగా సంతకం చేసిన అఫిడవిట్ సమర్పించే ప్రసక్తే లేదన్నారు. ఎన్నికల సంఘం వెబ్‌సైట్ నుంచి తీసుకున్న సమాచారాన్ని విశ్లేంచి, ఓట్ల చోరీని బయటపెట్టానని, ఇంతకంటే సాక్ష్యాధారాలు ఇంకేం కావాలని ప్రశ్నించారు. అది తాను సృష్టించిన డేటా కాదని స్పష్టంచేశారు.



## ఏపీలో లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్.. సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

- మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్‌ను త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఆదేశం
- కుప్పం, అమరావతి సహా నాలుగు కొత్త విమానాశ్రయాల పనులు ప్రారంభించాలని సూచన
- పోర్టులను రాష్ట్రానికి ఆర్థిక వనరులుగా మార్చడమే లక్ష్యమని స్పష్టీకరణ
- మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా హార్బర్ల అప్‌గ్రేడ్‌పై దృష్టి పెట్టాలని దిశానిర్దేశం

ఏపీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని కీలకమైన పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల మొదటి దశ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా ఈ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను వేగవంతం చేయాలని, వాటిని రాష్ట్రానికి ఆర్థిక వ నరులుగా మార్చాలని ఆయన సూచించారు. సోమవారం ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో పోర్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో చంద్రబాబు ఈ మేరకు

(మిగతా 2వ పేజీలో)



## మేం చేసిన అప్పులు 3.5లక్షల కోట్లే

- ఎన్నికల సమయంలో రూ.8లక్షల కోట్లు అంటూ గాయిగాయి చేసిన కాంగ్రెస్
- నాయకులు రేవంత్ గ్యాంగ్ చేసిన ఆరోపణలు అవాస్తవాలని పార్లమెంట్
- సాక్షిగా బయటపడింది చేసిన అప్పులతో ఆస్తులు సృష్టించాం అప్పులు
- 3.5లక్షల కోట్లయితే ఆస్తులను 4.15లక్షల కోట్లకు చేర్చాం అప్పులు
- చేయడంలో కాంగ్రెస్ దూకుడు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఫైర్

# నామినేటెడ్ పదవులకు ఎంపిక చేసే విషయంలో సమతుల్యత

### ఎన్నికలకు ముందు పదవులు ఇస్తే ఉత్సాహంగా పని చేస్తారు

- జిల్లాల వారీగా ఆశావహుల జాబితా
- పదవుల పంపిణీలో బిసిలు, మహిళలకు పెద్దపీట
- ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికీ పదవులు
- 16,17 తేదీల్లో పిసిసి కార్యవర్గం, పిఎసి సంయుక్త భేటీ
- బిసి రిజర్వేషన్ల పెంపుపై భవిష్యత్ కార్యాచరణ
- ఖరారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఏకగ్రీవంగా
- అభ్యర్థి ఎంపిక సిఎం రేవంత్, పిసిసి చీఫ్
- మహేశ్‌కుమార్‌గౌడ్ భేటీలో కీలక నిర్ణయాలు
- మలి విడత జనహిత పాదయాత్రలో పాల్గొనాలని సిఎంకు పిసిసి సారథి ఆహ్వానం



హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ క మిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ నిర్ణయించారు. సోమవారం మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వె ళ్ళారు. ఈ సందర్భంగా వారిరువురూ సుమా రు గంటన్నర పాటు వివిధ అంశాలపై

(మిగతా 2వ పేజీలో)



## సివిల్స్ అభ్యర్థులకు ఎంతైనా సహకరిస్తాం

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

సింగరేణి తోడ్పాటుతో 178 మంది సివిల్స్ అభ్యర్థులకు రూ. లక్ష చొప్పున చెక్కుల అందజేత



## సినీకార్మికుల సమస్యలపై కమిటీ

అన్నిపక్షాలతో చర్చలు జరిపి పరిష్కారాల అన్వేషణ


షూటింగ్‌లు బంద్ చేసి ఆందోళనలుచేయడం సరికాదు

ఫిల్మ్ ఫెడరేషన్ నాయకులతో మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి

## హైదరాబాద్ వరద కష్టాలకు చెక్.. రోడ్ల కింద రహస్య సంపుల నిర్మాణం

- హైదరాబాద్‌లో ట్రాఫిక్‌కు కారణమవుతున్న వరద నివారణకు కొత్త ప్రయోగం
- రోడ్ల కింద భారీ భూగర్భ నీటి సంపుల నిర్మాణం చేపట్టిన ప్రభుత్వం
- వరద నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచేందుకు చర్యలు
- మొదటి దశలో రూ.13.99 కోట్లతో 11 చోట్ల సంపుల నిర్మాణం పూర్తి
- సచివాలయం, కేసీపీ జంక్షన్ వంటి ప్రాంతాల్లో విజయవంతమైన ప్రయోగం
- మరిన్ని ప్రాంతాల్లో సంపుల నిర్మాణానికి జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆదేశాలు





## పాత పద్ధతిలోనే పది పరీక్షలు



## సీఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

గరిడేపల్లి పీఎస్‌లో కేసు కొట్టివేత

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
మంగళవారం,
ఆగస్టు 12, 2025

# నామినేటెడ్ పదవులకు ఎంపిక చేసే విషయంలో సమతుల్యత



చర్చించారు. నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో వారు ప్రధానంగా చర్చించారని తెలిసింది. ఎన్నికలకు ముందు పదవుల భర్తీ చేసినట్లయితే పార్టీ నాయకులు, ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం రెట్టింపు అవుతుందని వారు భావించారు. జిల్లాల వారీగా ఇన్‌ఛార్జి మంత్రులు, పా ర్లమెంటు ఇన్‌ఛార్జిల నివేదికలతో పాటు ఆశావాహుల జాబితాలను పరిశీలించి అర్హులైన వా రికి పదవులు ఇచ్చేందుకు జాబితాలు రూపొందించాలని నిర్ణయిచారు. నామినేటెడ్ పదవులకు ఎంపిక చేసే విషయంలో సమతుల్యత పాటించాలని వారు భావించారు. ఇందులో బిసిలకు, మహిళలకు అధికంగా ప్రాధాన్యతనివ్వాలని నిర్ణయించారు. నియమాకాల విషయంలో పార్టీలో విభేదాలు తలెత్తకుండా జిల్లాల ముఖ్యులతో చర్చించాలని వారు భావించినట్లు సమాచారం. మొదటి విడత ఇచ్చిన నామినేటెడ్ పదవుల్లో ఉన్న చైర్మన్లు, ఇతర డైరెక్టర్లు ఎటువంటి వివాదాల జోలికి వెళ్ళకుండా పని చేస్తున్నారని వారు అభిప్రాయపడ్డారు. మలి విడత పదవుల భర్తీలోనూ పార్టీనే నమ్ముకుని అకుంఠిత దీక్షతో పార్టీనే నమ్ముకుని పని చేస్తున్న నాయకులకు పదవులను ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారి చర్చల సందర్భంగా ప్రస్తావన వచ్చినట్లు సమాచారం. వివిధ కారణాలతో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారిలో సీనియర్లకూ కొన్ని పదవులు ఇచ్చి గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని వారు భావించారని తెలిసింది.

**పిఎసిలో బిసి రిజర్వేషన్లపై చర్చిద్దాం..**

ఇదిలాఉండగా ఈ నెల 16 లేదా 17న పిసిసి కార్యవర్గం, పార్టీ రాజకీయ వ్యవహారాల (పిఏసి) కమిటీ సంయుక్త సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. బిసి రిజర్వేషన్ల కోసం తాము చేసిన ప్రయత్నాలన్నింటినీ వివరిస్తూ, భవిష్యత్తులో ఏ విధంగా ముందుకు వెళ్ళాలన్న అంశాలపై పిఏసి సభ్యులతో చర్చించాలని నిర్ణయించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే విషయంపైనా ఈ సమావేశంలో చర్చించాలని వారు నిర్ణయించారు.

**జనహితతో ప్రజలకు చేరువ**

గత నెల 31న చేపట్టిన మొదటి విడత జనహిత పాదయాత్ర చాలా విజయవంతమైందని, ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఓపిగ్గా పాదాయత్రలో పాల్గొన్నారని మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రికి వివరించారు. ఇంకా పార్టీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా పార్టీ కమిటీలు, ఇతర ముఖ్య నాయకులూ పెద్ద సంఖ్యలో హాజరయ్యారని ఆయన వివరించారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, ఇతర సమస్యల గురించి వెంటనే సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళుతున్నట్లు కూడా ఆయన చెప్పారు. ఈ నెల 23 నుంచి మలి విడత పాదయాత్ర చేపట్టాలనుకుంటున్నామని, ఇందులో మీరు కూడా పాల్గొంటే బాగుంటుంది కాబట్టి వీలు చూసుకుని పాల్గొనాలని ఆయన ముఖ్యమంత్రిని ఆహ్వానించారు.

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక..**

ఇదిలాఉండగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి విషయంలోనూ వారు చర్చించారని తెలిసింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు పలువురు నేతలు పోటీ పడుతున్నందున, ఏకాభిప్రాయం ద్వారానే అభ్యర్థి ఎంపిక జరగాలని రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ నిర్ణయించినట్లు సమాచారం.

**అగ్రనేతల అరెస్టు అప్రజాస్వామికం : మహేశ్‌కుమార్**

ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఓట్ల చోరీపై పూర్తి ఆధారాలతో దేశ వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడితే రాహుల్‌తో సహా ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను, ఏఐసిసి నాయకురాలు ప్రియాంక గాంధీని, ఇండియా కూటమి ఎంపిలను పోలీసులు అరెస్టు చేయడం అక్రమం, అప్రజాస్వామికం అని పిసిసి అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. ఓట్ల చోరీపై ఎన్నికల సంఘాన్ని కలిసి ఆధారాలు అందజేయాలని బయలుదేరిన తమ పార్టీ నాయకులను, ఎంపీలను అరెస్టు చేశారని ఆయన సోమవారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఓట్ల గల్లంతు, ఓట్ల చోరీపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సిఇసిని డిమాండ్ చేశారు.

# ‘ఇండియా’ కూటమి ఎంపీల నిరసన

చెరిగారు. నినాదాలతో హోరెత్తించారు. ఈ గందరగోళం మధ్య మహిళా ఎంపీలు మహువా మొయిత్రా, మితాలీ బేగ్ స్పృహ తప్పిపడిపోగా, రాహుల్ గాంధీ వారికి సపర్యలు చేశారు. తర్వాత పోలీసులు నిరసనకారులను బస్సుల్లోకి ఎక్కించి, పార్లమెంట్ స్ట్రీట్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. రెండు గంటల తర్వాత వారందరినీ విడుదల చేశారు.

**బీజేపీ కుట్రలను అడ్డుకుంటాం: ఖర్గే**

ప్రజల హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతూనే ఉంటామని కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే స్పష్టంచేశారు. ఓట్ల చోరీని అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. ఎస్ఐఆర్ పేరిట ఓటర్ల జాబితాలను తారుమారు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీజేపీ కుట్రలను కచ్చితంగా అడ్డుకుంటామని అన్నారు. ఈ మేరకు ఖర్గే ‘ఎక్స్’లో పోస్టుచేశారు. దేశంలో బీజేపీ నిరంకుశత్వం చెల్లదన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ చేస్తున్న కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. సాక్షాత్తూ పార్లమెంట్ ఎదుటే ప్రజాస్వామ్యంపై దాడి జరిగిందని, ప్రజాస్వామ్యాన్ని హత్య చేశారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ధ్వజమెత్తారు. ప్రతిపక్ష ఎంపీలను అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. తమ డిమాండ్లపై ఎన్నికల సంఘానికి వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్తుండగా అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు. ఎన్నికలు నిర్వహించాల్సిన ఎన్నికల సంఘం దొంగతనం చేసే సంఘంగా మారొద్దని జైరాం రామేశ్ హితవు పలికారు. నిరసన ర్యాలీలో శరద్ పవార్(ఎన్సీపీ%-%ఎస్పీ), టి.ఆర్.బాలు (డీఎంకే), సంజయ్ రౌత్(శివసేన%-%ఉద్ధవ్), డెరెక్ ఓబ్రెయిన్(టీఎంసీ)తోపాటు ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యుడు సంజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, నిరసన ర్యాలీ కోసం ఎవరూ అనుమతి తీసుకోలేదని ఢిల్లీ పోలీసులు చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికల సంఘం ఆఫీసు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**బారికేడ్ దాటేసిన అఖిలేశ్**

నిరసన ర్యాలీలో తమను అడ్డుకున్న పోలీసులపై సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బారికేడ్లను తోసుకొని ముందుకెళ్లేందుకు ప్రయత్నించారు. బారికేడ్ ఎక్కి అవతలికి దూకేశారు. పోలీసులు వెంటనే అప్రమత్తమై ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

**ప్రజా ఉద్యమంలా మారింది: రాహుల్**

న్యూఢిల్లీ: ‘ఓట్ చోరీ’కి వ్యతిరేకంగా చేపట్టిన ప్రచారం ఉధృతమై ప్రజా ఉద్యమంలా మారిందని రాహుల్ గాంధీ ‘ఎక్స్’లో పేర్కొన్నారు. పోర్టల్ ప్రారంభించినప్పటి నుంచి మద్దతుగా 15 లక్షల సర్టిఫికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని, 10 లక్షల వరకు మిస్‌డ్ కాల్స్ వచ్చాయన్నారు.

# సినీకార్మికుల సమస్యలపై కమిటీ

**అన్నిపక్షాలతో చర్చలు జరిపి పరిష్కారాల అన్వేషణ**

**షూటింగ్‌లు బంద్ చేసి ఆందోళనలుచేయడం సరికాదు**

**ఫిల్మ్ ఫెడరేషన్ నాయకులతో మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి**

హైదరాబాద్: సినీ కార్మికులు షూటింగ్‌లను మొత్తంగా బంద్ చేసి ఆందోళన చేయడం కరెక్ట్ కాదని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. పని చేస్తూనే డిమాండ్ల సా ధన కోసం పోరాటం చేయాలని ఆయన సూచించారు. సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా కోమటిరెడ్డి భరోసా ఇచ్చారు. సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో ఫిల్మ్ ఫెడరేషన్ నాయకులు సోమవారం సమావేశం అయ్యారు. రా ష్ట్రంలో సినీ కార్మికుల సమ్మె కారణంగా షూటింగ్‌లు ని లిపివేశామని ఫిల్మ్ ఫెడరేషన్ నాయకులు మంత్రితో పే ర్కొన్నారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కోమటిరెడ్డి కీలక సూచనలు చేశారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి వి విధ సంఘాల సభ్యులను కోరారు. నిర్మాతలు, ఫెడరేష న్ సభ్యులు ఇరువైపులా పట్టు విడుపు వీడాలని, చర్చలతోనే ఏ సమస్యకైనా పరిష్కారం దొరుకుతుందని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. తమ ప్రభుత్వం కార్మికుల పక్షాన ఉంటుందని, కార్మికులు చిన్న నిర్మాతల వైపు కూడా ఆలోచన చేయాలని, హైదరాబాద్‌ను ఫిల్మ్ హబ్ గా తీర్చిదిద్దబోతున్నామని అందుకు అందరి సహకారం అవసరమని మంత్రి కోమటిరెడ్డి సూచించారు.

**కార్మికుల సమస్యల పరిష్కారానికి కమిటీ**

సినిమా కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఒక కమిటీ ఏర్పాటు చేయనున్నామని, ఈ కమిటీ అన్ని పక్షాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నారు. బుధవారం నుంచి షూటింగ్స్ పునఃప్రారంభమవుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. సినిమా, వినోద రంగంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఎన్నో అందమైన ప్రదేశాలు ఉండటంతో అవి ఉత్తమ సినిమా షూటింగ్ లొకేషన్‌లుగా ఉపయోగించ వచ్చని ఆయన చెప్పారు. ఇది స్థానిక ప్రజలకు ఆదాయాన్ని కల్పించడమే కాకుండా ఉపాధి అవకాశాలు కూడా పెంచుతుందన్నారు. సినిమా కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుభూతితో ఉందని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. అదే సమయంలో సిని పరిశ్రమలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉందని మంత్రి తెలిపారు. అయితే సమ్మెకు వెళ్లడం సరైన మార్గం కాదని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద సినిమా కార్మికులకు ఇళ్లు ఇవ్వాలని, అలాగే మౌలిక సదుపాయాలు కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలన్న లక్ష్యంతో సానుకూలంగా ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వారితో చెప్పారు.

**అన్ని పక్షాల మధ్య ఐక్యత అవసరం: ఎఫ్‌డిసి చైర్మన్ దిల్ రాజు**

ఎఫ్‌డిసి చైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ అన్ని పక్షాల మధ్య ఐక్యత అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా హైదరాబాద్‌ను గ్లోబల్ ఫిలిం హబ్‌గా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ చర్యలను బలపరిచేలా అందరూ కలసి పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా, వేతనాల పెంపుపై నిర్మాతలు, కార్మిక సంఘాల మధ్య జరిగిన చర్చలు కొలిక్కి రాకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. నిర్మాతలు మూడు కేటగిరీలుగా కార్మికుల వేతనాలను పెంచుతామని ప్రతిపాదించారు. అయితే, ఈ ప్రతిపాదనపై కార్మిక సంఘాలు సంతృప్తి చెందలేదు. నిర్మాతల నిర్ణయం తమకు ఆమోదయోగ్యం కాదని తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని వారు ప్రకటించారు. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రంగంలోకి దిగి సమస్యకు పరిష్కారం లభించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా, వివిధ సినిమా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మేం చేసిన అప్పులు 3.5లక్షల కోట్లే

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఫైర్**

హైదరాబాద్ : కెసిఆర్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పు చేసిందని గాయి గాయి చేసిన రేవంత్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నా రు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఆరోపిస్తున్నట్టుగా త మ హయాంలో రాష్ట్ర అప్పు 8 లక్షల కోట్లు కాదని, కేవలం 3.5 లక్షల కోట్లు మాత్రమే అన్న నిజాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే ఒప్పుకుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చే సిన అప్పుల విషయంలో రేవంత్ అండ్ గ్యాంగ్ చేసిన ఆరోపణలు పచ్చి అబద్దాలన్న సంగతి పార్లమెంట్‌లో సోమవారం నిరూపించబడిందని చెప్పా రు. గత ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ ప్రభుత్వా న్ని అప్రతి ష్టపాలు చేయడానికి రూ.8 లక్షల కోట్ల అప్పులంటూ నిరాధార ప్రచారానికి దిగిన రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ముఖం ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. తాము అధికారం నుంచి దిగిపోయిన తరువాత అంటే 2024 మార్చి 31 నాటికి రాష్ట్ర అప్పు రూ. 3,50, 520.39 కోట్లు మాత్రమే అని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ అనవసరంగా అప్పులు చేయలేదని కెటిఆర్ తెలిపారు. సంక్షేమ పథకాలకే కాకుండా, భవిష్యత్ తరాలకు ఉప యోగపడే ఆస్తుల సృష్టి కోసమే తెచ్చిన అప్పులను ఉపయోగించిందన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు వివిధ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఆ నిధులను ఖర్చు చేసిందని చెప్పారు. కెసిఆర్ నే తృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణ, సమర్థతతోనే రాష్ట్రం వేగంగా పురోగమిం చిందని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలివిగా ఆర్థిక నిర్వహణ చేసిన సంగతి కేంద్రం ఇచ్చిన నివేదికతో తెలుస్తుందని కెటిఆర్ చెప్పారు. 2023 -24 ఆర్థిక సంవత్సరానికి తెలం గాణ అప్పులు 3,50,520.39 కోట్లు అయితే, అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆస్తుల విలువ 4,15,099.69 కోట్లుగా ఉందని వివరించారు. అంటే, అప్పుల కంటే ఆస్తుల విలువ 64,579 కోట్లు ఎక్కువగా ఉందని తెలిపారు. గత ఆరు ఆర్థిక సంవత్సరాలుగా (2018 -19 నుండి 2023 %24 వరకు) ప్రతి ఏటా తెలంగాణ అప్పుల కంటే ఆస్తుల విలువ 50 వేల కోట్లకు పైగా పెరిగిందని, బిఆర్ఎస్ ప్రభుత్వ సమర్థతకు ఈ గణాంకాలే నిదర్శనమని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేస్తుందని ఆరోపించిన రేవంత్ ్డి, తాను ముఖ్యమంత్రి అయిన క్షణం నుంచే అప్పులు చేస్తున్నారని కెటిఆర్ ఆరోపించారు. 2023 డిసెంబర్ నుంచి అంటే అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వివిధ మార్గాల ద్వారా రూ. 1.5 లక్షల కోట్ల కంటే ఎక్కువ అప్పులు చేసినట్లు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అంగీకరించిన విషయాన్ని గుర్తుచేశారు. ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టకుండానే, హామీ ఇచ్చిన ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలుచేయకుండానే రేవంత్ ప్రభుత్వం ఇన్ని లక్షల కోట్లు అప్పు ఎందుకు చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వ అనాలోచిత, అస్తవ్యస్త ఆర్థిక నిర్వహణతో తెలంగాణ తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి కుపోతుందని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు కేంద్రం ఇచ్చిన గణాంకాలపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.నిజాలు తెలుసుకుని, నిరాధారమైన ఆరోపణలు మానుకుని, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పారదర్శకత లేని ఆర్థిక విధానాలను అవలంబిస్తూ, అప్పులను ప్రజల మీద మోపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా తమ పరిపాలన గురించి సమీక్షించుకోవాలని అన్నారు.

# ఏపీలో లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్.. సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో రవాణా, సరఫరా వ్యవస్థలను మరింత పటిష్ఠం చేసేందుకు ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్‌ను త్వరితగతిన ఏర్పాటు చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పోర్టులు, విమానాశ్రయాలు, రహదారులను అనుసంధానిస్తూ సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. దీని ద్వారా లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించి, ఎగుమతి సామర్థ్యాన్ని పెంచవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. పోర్టులు, పారిశ్రామిక ప్రాంతాలకు అనుసంధానం మెరుగుపరిచేందుకు, ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా పీపీపీ పద్ధతిలో రహదారుల విస్తరణ చేపట్టాలని అధికారులకు తెలిపారు. స్థానిక మత్స్యకారుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలగకుండా, కొన్ని ఫిషింగ్ హార్బర్లను మైనర్ పోర్టులుగా అప్‌గ్రేడ్ చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం కోరారు. మచిలీపట్నం, రామాయపట్నం, మూలపేట, కాకినాడ గేట్‌వే పోర్టులతో పాటు, జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ల తొలి దశ పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# పాత పద్ధతిలోనే పది పరీక్షలు

హైదరాబాద్ : రాష్ట్రంలో పాత పద్ధతిలోనే పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తామని విద్యాశాఖ వెల్లడించింది. 20 శాతం ఇంటర్నల్ మార్కుల విధానం కొనసాగించాలని నిర్ణయించింది. పదో తరగతి పరీక్ష ల్లో 80 శాతం ఎక్స్‌టర్నల్ మార్కులు, 20 శాతం ఇంటర్నల్ మార్కులు కేటాయించనున్నట్లు విద్యాశాఖ పేర్కొంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ సోమవారం ఆదేశాలు జారీ చేశారు. పదో తరగతిలో ఇంటర్నల్ మార్కులు ఉన్నాయా.. లేవా..? అనే అంశం పై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఉత్కంఠ కొనసాగుతున్న విషయం తె లిసిందే. రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ నిర్ణ యం కోసం ఎదురుచూశారు. ఇంటర్నల్ మార్కులను తొలగిస్తూ గత ఏడాది ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి, ఆ తర్వాత సవరించింది. గత విద్యాసంవత్సరానికి కూడా పాత పద్ధతిలో 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అయితే 202526 విద్యాసంవత్సరం నుంచి ఇంటర్నల్ మార్కుల విధానం రద్దు చేసి, 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగా, ఇటీవల ఢిల్లీలో జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి(ఎన్‌సిఇఆర్‌టి) నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ నిర్ణయంపై ప్రశ్నలు తలెత్తడంతో పునరాలోచనలో పడిన పాఠశాల విద్యాశాఖ అధికారులు.. పాత విధానాన్నే కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

హైదరాబాద్: సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో 2019లో నమోదైన కేసులో సీఎం రేవంత్‌రెడ్డికి ఊరట లభించింది. ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ హైకోర్టు తుదిఉత్తర్వులు జారీ చేసింది. హుజూర్‌నగర్ ఉప ఎన్నిక సమయంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినందుకు గరిడేపల్లి పీఎస్‌లో అప్పటి ఎంపీ రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై 2019, జనవరి 19న ఎఫ్ఐఆర్ నమోదైంది. ఎలాంటి అనుమతి లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పొనుగోడులో సమావేశం నిర్వహించారన్నది ఫిర్యాదు. ఆధారాలు లేకుండా తనపై దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ రేవంత్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టి.. ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ ఆదేశాలిచ్చారు.

# హైదరాబాద్ వరద కష్టాలకు చెక్.. రోడ్ల కింద రహస్య సంపుల నిర్మాణం

హైదరాబాద్‌లో వర్షాకాలం వచ్చిందంటే చాలు నగరవాసులకు ట్రాఫిక్ కష్టాలు తప్పవు. చిన్నపాటి వానకే రహదారులు చెరువులను తలపించడం, గంటల తరబడి వాహనాలు నిలిచిపోవడం సర్వసాధారణం. ఈ తీవ్రమైన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తెలంగాణ ప్రభుత్వం ఒక వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది. రోడ్ల కింద భారీ భూగర్భ నీటి సంపులను (రెయిన్ వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్స్) నిర్మిస్తూ ఒకే దెబ్బకు రెండు ప్రయోజనాలను సాధిస్తోంది. ఈ భూగర్భ సంపుల నిర్మాణం ద్వారా ప్రభుత్వం బహుళ ప్రయోజనాలను లక్ష్యంగా చేసుకుంది. వర్షం పడినప్పుడు రోడ్లపై నిలిచే నీరంతా నేరుగా ఈ సంపులలోకి చేరుతుంది. దీంతో రోడ్లపై నీరు నిలవకుండా ట్రాఫిక్ సాఫీగా సాగిపోతుంది. అదే సమయంలో సంపులలో చేరిన నీటిని ప్రత్యేక ఇంజక్షన్ బోర్ల ద్వారా భూమిలోకి ఇంకేలా చేస్తున్నారు. దీనివల్ల భూగర్భ జలమట్టం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ఈ విధంగా, ఒకే నిర్మాణంతో తక్షణ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం, దీర్ఘకాలికంగా పర్యావరణానికి మేలు జరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నగరంలో తరచూ నీరు నిలిచే ప్రాంతాలను జీహెచ్ఎంసీ అధికారులు గుర్తించారు. మొత్తం 144 ప్రాంతాల్లో వరద సమస్య ఉన్నట్టు తేల్చగా, వాటిలో 50 చోట్ల పరిస్థితి తీవ్రంగా ఉంది. సమీపంలో నాలాలు, చెరువులు ఉన్నచోట నీటిని అటువైపు మళ్లిస్తుండగా, ఆ సౌకర్యం లేని చోట్ల ఈ భూగర్భ సంపులను నిర్మిస్తున్నారు. మొదటి విడతలో భాగంగా 23 ప్రాంతాలను ఎంపిక చేయగా, రూ.13.99 కోట్ల వ్యయంతో 11 చోట్ల పనులు ప్రారంభించారు. వీటిలో 10 నిర్మాణాలు ఇప్పటికే పూర్తి కాగా, మరొకటి తుది దశలో ఉంది. మిగిలిన 12 ప్రదేశాల్లో భూగర్భంలో కేబుళ్లు, పైపులైన్లు ఉండటంతో నిర్మాణం సాధ్యపడలేదు. అందుబాటులో ఉన్న స్థలాన్ని బట్టి 15 నుంచి 20 అడుగుల లోతుతో, 2.65 లక్షల నుంచి 10.4 లక్షల లీటర్ల సామర్థ్యంతో ఈ సంపులను నిర్మిస్తున్నారు. ఈ ప్రయోగం ఇప్పటికే పలు కీలక ప్రాంతాల్లో సత్ఫలితాలనిస్తోంది. గతంలో వర్షం పడినప్పుడల్లా సచివాలయం ఎదుట, సోమాజిగూడ కేసీపీ జంక్షన్ వద్ద, రాజ్‌భవన్ సమీపంలో, పీవీ ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్ నంబర్ 264 వద్ద రెండు, మూడు అడుగుల మేర నీరు నిలిచి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవి. ఇప్పుడు ఈ ప్రాంతాల్లో భూగర్భ సంపుల నిర్మాణంతో ఆ సమస్య దాదాపుగా పరిష్కారమైందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, మరిన్ని అనువైన ప్రాంతాలను గుర్తించి సంపుల నిర్మాణం చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ అధికారులను తాజాగా ఆదేశించారు.

# సివిల్స్ అభ్యర్థులకు ఎంతైనా సహకరిస్తాం

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

హైదరాబాద్: సివిల్స్ సాధించాలనుకునే అభ్యర్థులకు ఎంతయినా సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. సివిల్స్‌లో తెలంగాణ విద్యార్థులే అత్యధికంగా ఎంపిక అవ్వాలని ఆయన అన్నారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ‘రాజీవ్ సివిల్స్ అభయ హస్తం’పథకం పేరుతో సివిల్స్ మెయిన్స్‌కు సన్నద్ధమయ్యే 178 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించే చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం ప్రజాభవన్‌లో జరిగింది. చెక్కులు అందించిన అనంతరం భట్టి మాట్లాడారు. సమాజంలో మానవ వనరులే బలమైన పెట్టుబడులని, వీటిని సానబట్టాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇంటర్వ్యూకి ఎంపికైన వారికి కూడా రూ.లక్ష ఆర్థిక సాయం, ఢిల్లీలో వసతులు కల్పిస్తామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. మొదటి సంవత్సరం 148 మందికి ఆర్థిక తోడ్పాటునిచ్చినట్టు చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకమని, ప్రజల జీవన స్థితిగతులను వీరే మార్చగలరన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

హైదరాబాద్
మంగళవారం, 12 ఆగష్టు 2025
వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం





## లబ్ధిదారులకు 2 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఆగస్టు11(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అవుటి శరణప్ప,ఎంఏ వాజీద్, గోగ్గుల పార్వతి,కొండవీటి వెంకటేశ్వర్ రావు, పింకి వనం గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి తన నివాసం వద్ద 2 లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత భరోసాగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందుకునే ప్రతి లబ్దిదారుని చిరరునవ్వుతో చిరకాల జ్ఞానుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నీలం మధు ముదిరాజ్..ఈ సందర్భంగా జరగబోయే TMPS ఆవిర్భావ సభ గురించి మరియు TMPS కి సంబంధించిన పోస్టర్ ను చూపించి పలు విషయాలపై చర్చించిన నీలం మధు, TMPS ఏర్పాటుపై సానుకూలంగా స్పందించిన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, NMR యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

– పటాన్ చెరు (వాయిస్ టుడే)



## తలసేమియా & సికిల్ సెల్ సొసైటీ (TSCS) వేదికను సందర్శించి సంస్థ సేవలను ప్రశంసించారు

తలసేమియా & సికిల్ సెల్ సొసైటీ (TSCS)ని సందర్శించిన అట్టా వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ఘనిస్తాన్ బృందం.ఆఫ్ఘనిస్తాన్ కు చెందిన అట్టా వెల్ఫేర్ ఫౌండేషన్ (AWF) ఆధ్వర్యంలోని వైద్యులు, దాతల బృందం నగరంలోని తలసేమియా & సికిల్ సెల్ సొసైటీ (TSCS) వేదికను సందర్శించి సంస్థ సేవలను ప్రశంసించారు. రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు, ముఖ్యంగా తలసేమియా బాధితులకు ఆఫ్ఘనిస్తాన్‌లో ఇలాంటి సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ బృందం ఇక్కడ సందర్శించింది. ఈ సందర్భంగా హైదరాబాదులోని TSCS ఆధ్వర్యంలో అధునాతన మౌలిక సదుపాయాలతో అందిస్తున్న విశేష సేవలను ఈ బృందం అభినందించింది. ఈ సందర్శనలో భాగంగా ప్రతినిధులు TSCSలో చికిత్స పొందుతున్న రోగులకు డ్రై ఫ్రూట్స్ పంపిణీ చేసి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. తలసేమియా మరియు సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్న వ్యక్తుల ఆరోగ్య సంరక్షణ ఫలితాలను మెరుగుపరచడంలో రెండు సంస్థల ఉమ్మడి నిబద్ధతను ఈ సందర్శన హైలైట్ చేసింది. ఈ నేపథ్యంలో TSCS అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్, నరేష్ రతి, వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి రత్నవల్లి, CEO & కార్యదర్శి డాక్టర్ సుమన్ జైన్, జాయింట్ సెక్రటరీ శ్రీ అలీమ్ బేగ్ లతో కలిసి AWF ప్రతినిధి బృందాన్ని స్వాగతించారు. ఆరోగ్య సంరక్షణ సేవలు మరియు రోగి సంరక్షణలో సహకారానికి గల పలు అంశాల పైన చర్చించారు.



## రాజీవ్ గాంధీ నగర్‌లో ఘనంగా బోనాల పండుగ

కుత్బుల్లాపూర్ ఆగస్టు 11(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలో రాజీవ్ గాంధీ నగర్ లో బోనాల పండుగా సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యక పూజలు చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లి అనంతరం హన్మంతన్న నియోజకర్గ ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని కోరారు.



## ఎస్ఎఫ్ఐ జూబ్లీహిల్స్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో DRO వెంకట చారిను వినతి పత్రం

జూబ్లీహిల్స్ 11 ఆగస్ట్ (వాయిస్ టుడే): బోరబండ ప్రభుత్వ కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించి విద్యార్థినీ విద్యార్థులకు చదువుకోవడానికి అవకాశం కల్పించాలని ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు లెనిన్ గువేరా జూబ్లిహిల్స్ సెక్రెటరీ సునీల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..హైదరాబాద్ జిల్లా పరిధిలో జూబ్లీహిల్స్ బోరబండ సైట్ -3లో ప్రభుత్వ జూనియర్ కళాశాల గత కొన్నిసంవత్సరాలుగా నడుస్తుంది. ఈ కళాశాలకు స్వంత భవనం లేక బోరబండ ప్రభుత్వ స్కూల్ నందు నడుస్తోంది. ఈ కళాశాలలో 400 మంది, ప్రభుత్వ పాఠశాలలో 1270 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరందరికీ పాఠశాల భవనంలో క్లాసులు నడుస్తున్నాయి. వీరికి భవనాలు సరిపోక షిఫ్ట్ పద్ధతిలో నడుస్తుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు స్వంత భవనం లేక తీవ్ర ఇబ్బందులు విద్యార్థులు ఎదుర్కోంటున్నారు. వాష్ రూమ్ సమస్యలు, లైబ్రరీ, మధ్యాహ్నం భోజనం తదితర సమస్యలు ఉన్నాయి. కావున ప్రభుత్వ జూనియర్ కళాశాలకు భవనంకు స్వంత భవనం కేటాయించాలని మిమ్మల్ని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా జూబ్లీహిల్స్ జోన్ కార్యదర్శి సునీల్ కళాశాల విద్యార్థులు జగదీష్ అనురాగ్ , చందు , శ్రీ హరి , నందకుమార్ తదితరులు పాల్గొన్నారు..

## సిసి రోడ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నా కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ఆగస్టు 11(వాయిస్ టుడే): (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని శ్రీ హెూమ్స్ కాలనీ 1A, 2B సీసీ రోడ్స్ పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ నుంచి 20 లక్షల ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లి. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణ రెడ్డి, 18 డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, గోంగుల జిత్తు, 18 డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, రాజేందర్, అంజయ్య గౌడ్ , విజయ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే మొదటి ప్రాధాన్యత

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆహ్వానాలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 11(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు. బౌరంపేట్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల బాబు పుట్టిన రోజు సందర్భంగా ఎమెల్సీ పూల బోకె ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు..



## బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న టి. రమేష్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 11( వాయిస్ టుడే): హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ కమిటీ ఆధ్వర్యంలో అందించే ప్రతిభ పురాస్కారాలలో సోషల్ సర్వీస్ విభాగంలో బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు కుత్బుల్లాపూర్ జర్నలిస్ట్ టి రమేష్ కు లభించింది.ఆదివారం రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో మానేపల్లి జ్యువెలర్స్ అధినేత, స్వర్ణగిరి దేవాలయము వ్యవస్థాపకుడు అయినా మానేపల్లి రామారావు మరియు తెలంగాణ ఆర్య వైశ్య ఫెడరేషన్ ఛైర్మెన్ కల్వ సుజాత తదితరులు ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు ఈ అవార్డు ను అందజేశారు. గత 30 సంవత్సరాలు గా జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజాసమస్యలపై, ఆధ్వవిధంగా జర్నలిస్తుల సమస్యలపై అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. నాటి ఉమ్మడి నల్లగొండ నేడు యాదాద్రి జిల్లలో వార్త, మరియు ఆంధ్రజ్యోతి పత్రికలో పనిచేశారు. ప్రస్తుతం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జర్నలిస్టుగా పనిచేస్తున్న టి రమేష్ కు బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు రావడం సంతోషంగా ఉందని పలువురు ప్రజాప్రతినిధులు అయనను అభినందించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సుభాష్ నగర్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జీడీమెట్ల సి ఐ జి మల్లేష్ లు జర్నలిస్ట్ టి రమేష్ ను అభినదించారు.

## చరవాణిని దొంగిలించిన వ్యక్తి అరెస్ట్



వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 11 మేడిపల్లి : మేడిపల్లి పీఎస్ పరిధిలో సెల్ఫోన్ దొంగ అరెస్ట్ పోలీసు వారు తెలిపిన వివరాలు ప్రకారం, భీమ్ రెడ్డి నగర్ లో నివసించే సలీం రోజులాగా తన పని నిమిత్తం బస్సు ఎక్కడానికి బస్ స్టాప్ లో సోమవారం ఉదయం 9 గంటలకు వేచి చూస్తుండగా ఇంతలో ఒక వ్యక్తి ఆర్టీసీ బస్సు ఎక్కబోతుండగా తన పై జోబులో ఉన్న సెల్ ఫోన్ ను దొంగలిస్తుండగా వెంటనే అప్రమత్తమై అ దొంగను పట్టుకొని మేడిపల్లి పోలీస్ వారికి అప్పగించడం జరిగింది. ఈ విషయంపై కేసు నమోదు చేసి సెల్ఫోన్ దొంగతనానికి ప్రయత్నించిన వ్యక్తి అయినా నరేష్ (20) ను విచారించగా తాను చెడు అలవాట్లకు బానిసై మొబైల్ ఫోన్లు దొంగలించి సొమ్ము చేసుకుంటున్నానని తెలిపాడు. ఇట్టి నేరస్థున్ని రిమాండ్ తరలించడం జరిగిందని. కావున ప్రజలు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు తమ సెల్ ఫోన్ ను మరియు విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాల్సిందిగా మేడిపల్లి సిఐ. గోవింద్ రెడ్డి తెలిపారు.

## ఉప్పల్,నారాపల్లి ఫ్లైఓవర్ రోడ్డును మరమ్మత్తులు చేయాలి

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేసిన మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్లు



వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 11 మేడిపల్లి : ఉప్పల్ రింగ్ రోడ్ నుంచి నారాపల్లి వరకు గల ఎలివేటెడ్ కారిడార్ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని కోరుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని సచివాలయంలోని ఆయన కార్యాలయం లో మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లు తోటకూర వజ్రేష్ యాదవ్ ,మందమల్ల పరమేశ్వర్ రెడ్డి, కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుకూలంగా స్పందించి వెంటనే రోడ్డును మరమ్మత్తు చేసే విధంగా అధికారులను ఆదేశించారు. త్వరలోనే ఫ్లైఓవర్ పనులను చేసే విధంగా కేంద్రమంత్రి తో మాట్లాడతానని చెప్పారు.

## పాత పద్ధతిలోనే టెన్త్ పరీక్షలు.. ఇంటర్నల్ మార్కులపై విద్యాశాఖ నిర్ణయం

ఎల్ బి నగర్ ఆగష్టు 11(వాయిస్ టుడే )పాత పద్ధతిలోనే పదో తరగతి పరీక్షలు (TG SSC Exams) నిర్వహిస్తామని తెలంగాణ విద్యాశాఖ వెల్లడించింది. 20 శాతం ఇంటర్నల్ మార్కుల విధానం కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిపింది. పదో తరగతి పరీక్షల్లో 80 శాతం ఎక్స్టర్నల్ మార్కులు, 20 శాతం ఇంటర్నల్ మార్కులు కేటాయించనున్నట్లు విద్యాశాఖ పేర్కొంది. ఈ మేరకు విద్యాశాఖ సంచాలకులు ఆదేశాలు జారీ చేశారు. పదో తరగతిలో ఇంటర్నల్ మార్కులు ఉన్నాయా? లేవా? అనే అంశంపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఉత్కంఠ కొనసాగుతున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూశారు. ఇంటర్నల్ మార్కులను తొలగిస్తూ గత ఏడాది నవంబరులో ప్రభుత్వం జీవో జారీ చేసింది. అయితే, ఇటీవల దిల్లీలో జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (NCERT) నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ నిర్ణయంపై ప్రశ్నలు తలెత్తడంతో పునరాలోచనలో పడిన పాఠశాల విద్యాశాఖ అధికారులు.. పాత విధానాన్నే కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.



## నులిపురుగుల మందు పంపిణీ కార్యక్రమం

### పాల్గొన్న బింగీ జంగయ్య యాదవ్ – మాజీ కార్పొరేటర్

వాయిస్ టుడే న్యూస్, ఆగస్ట్ 11 బోడుప్పల్ : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం రోజు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల చెంగిచెర్ల గవర్నమెంట్ స్కూల్లో 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నులిపురుగుల మందు (నట్టల మందు) పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఒకటవ డివిజన్ మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు మరియు చెంగిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, ఏ.ఎన్.ఎమ్ లు పాల్గొన్నారు.




## విద్యుత్ ఉప కేంద్రాలను శంకుస్థాపన చేసిన ఉపముఖ్యమంత్రి



చేవెళ్ల...ఆగస్టు 11(వాయిస్ టుడే)మొయినాబాద్ మండలం ముర్తుజగూడ గ్రామ సమీపంలో చేవెళ్ల నియోజకవర్గానికి సంబంధించిన 33/11/KV మూడు విద్యుత్ ఉప కేంద్రాలు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల శాసనసభ్యుడు కాలే యాదయ్య మరియు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,సి ఎం డి ముషారఫ్ అలీ , పి సి సి మెంబర్ షాబాద్ దర్శన్,చేవెళ్ల ఆర్ డి ఓ చంద్రకళ , సంబంధిత అధికారులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్యూబా ప్రజలకు అండగా నిలబడుద్ధాం...

## అమెరికా సామ్రాజ్యవాదం పై పోరాడాలి....

### CITU నేతకే రాజయ్య పిలుపు



సిఐటియు ఆధ్వర్యంలో తోషిబా పరిశ్రమలో కార్మికుల దగ్గర క్యూబా సంఘీభావం నిధి నీ సిఐటియు నేత కే రాజయ్య వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యూబా ప్రజలకు ప్రజలంతా అండగా నిలబడాలని ఆయన కోరారు క్యూబా ప్రజలను అమెరికా సామ్రాజబాదం నాన్న ఇబ్బందులు పెడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అనేక షరతులు విధిస్తున్నదని అన్నారు అమెరికా గత 40 సంవత్సరాల నుంచి క్యూబా దేశాన్ని వేధింపులకు గురి చేస్తుందని అన్నారు కూడా క్యూబా ప్రజలు అమెరికాకు లొంగలేదని ఆయన అన్నారు అమెరికన్ సామ్రాజ్యాలను వ్యతిరేకంగా ప్రపంచంలోనే పోరాటంలో అగ్రగం ఉన్న దేశం క్యూబా అని అన్నారు అమెరికా అనేక ఆంక్షలు విధించిందని అన్నారు దిగుమతులు రానీయడం లేదని కనీసం మందులు హారపు వస్తువులు చిన్నపిల్లల కావాల్సిన వస్తువులు కూడా సైతం రాకుండా అడ్డుకుంటుందని ఆయన అన్నారు ప్రజలు ఎర్రజెండా కింద గత అనేక సంవత్సరాల నుంచి నిలబడుతున్నారని అన్నారు అమెరికాకు ఎట్టి పరిస లుంగేది లేదని ఎర్రజెండాన్నే వారిని మన దేశం ముందుకు తీస్తా తీసుకపోతామని కృప ప్రజలు నిర్ణయించుకున్నారన్నారు ఎలాగైనా కమ్యూనిస్టులను అధికారం నుంచి కూల్చాలని అనేక కుట్రలు చేస్తుందని ఆయన అన్నారు సిఐటియు అఖిల భారత కమిటీ పిలుపుమేరకు సంఘీభావం నిధినిని అన్ని చోట్ల విస్తృతంగా వసూలు చేస్తున్నామని ఆయన తెలిపారు అమెరికన్ సామ్రాజ్యవాదం కి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా పోరాటా రావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు అమెరికా ఏనాడు కూడా ఇతర దేశాలకు సాయపడట్లేదని పెత్తనం చెల్లాయిస్తుందని బెదిరిస్తుందని ఆయన అన్నారు ప్రత్యేకంగా కమ్యూనిస్టు దేశాలను కూల్చడానికి సిద్ధపడుతుందని ఆయన అన్నారు కమ్యూనిస్టులను అధికారం నుంచి కూల్చడానికి అనేక కుట్రలు కుతంత్రాలు మొదటి నుంచి అమెరికా సామ్రాజ్యవాదం చేస్తుందని అన్నారు అమెరికన్ నమ్ముకున్న వారు ఎవరైనా సరే గంగలో కలవాల్సిందని ఆయన అన్నారు అమెరికాకు వ్యతిరేకంగా పోరాడితేనే నిలబడుతూనే ప్రపంచ శాంతి వస్తుందని ఆయన అన్నారు ప్రపంచంలో అనేక దేశాల మధ్య యుద్ధాలు పెడుతున్నది అమెరికన్ అని ఆయన గుర్తు చేశారు అమెరికాకు ప్రపంచ శాంతి అవసరం లేదని ఆయన అన్నారు అందుకే ప్రపంచ ప్రజలందరూ అమెరికా సామ్రాజవాదం పై తిరగబడాలని ఆయన కోరారు. పన్నులపై దేశ ప్రధానమంత్రి నోరు విప్పాలని ,దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని, అమెరికాకు ఘాటుగా సమాధానం ఇవ్వాలని ఆయన అన్నారు. అమెరికా ట్యాక్స్ లపై ప్రధానమంత్రి మాట్లాడాలని ఆయన అన్నారు, పన్నులను తీవ్రంగా వ్యతిరేకించాలని అన్నారు, దేశ స్వాతంత్రాన్ని, దేశాన్ని అమెరికన్ కు తాకట్టు పెట్టొద్దని అన్నారు, క్యూబా లోకి దిగుమతి రాకుండా ఆంక్షలు విధిస్తుందని అన్నారు, ప్రపంచంలో అన్ని దేశాలు క్యూబాకు అండగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ అనంతరావు, నాయకులు శ్రీధర్, ప్రకాష్ ,బంగారాజు, కృష్ణయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు: శ్రావణ మాసం పురస్కరించుకొని సోమవారం ఉదయం పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని శ్రీ గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయాన్ని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల పై స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ మాజీ ధర్మకర్తలు, ఈఓ లావణ్యతో సమీక్ష నిర్వహించారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. హాజరైన గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, రుద్రారం పిఎసిఎస్ చైర్మన్ పాండు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహ రెడ్డి, వెంకన్న, రాజు, హరిప్రసాద్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, గ్రామ పుర ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.



## శ్రావణమాసం బోనాల పండుగలో అమ్మవారిని దర్శించుకున్న స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : రామచంద్రపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీలో గల శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా శ్రీ ఐదు గుళ్ళ పోచమ్మ తల్లి అమ్మ వారి బోనాల పండుగలో ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మ వారిని దర్శించుకున్న పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆయా కాలనీలలో నిర్వహించిన ఫలహారం బండ్ల ఊరేగింపులో పాల్గొన్నారు. హాజరైన స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.



## పటాన్‌చెరులో బోల్ భం కావడి యాత్రలో పాల్గొని పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : భం భం భోలే.. హర హర మహాదేవ!" శ్రావణ మాస ఆరంభాన్ని పురస్కరించుకుని, పటాన్చెరు జిహెచ్ఎంసి పరిధిలోని అల్విన్ కాలనీలోని ఒడిశా వాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన బోల్ భం కావడి యాత్ర ఆధ్యాత్మిక ఉత్సాహానికి నాంది పలికింది. యాత్ర ఇంద్రేశం గ్రామ శివాలయం నుండి ఘంటానాదాలు, డప్పుల ఘోష, శంఖధ్వనుల మధ్య భజనల మధుర స్వరాలతో ప్రారంభమైంది. గంగాజలంతో నింపిన కావడిని భుజాన మోసుకున్న భక్తులు పాదయాత్రగా అల్విన్ కాలనీ శివాలయం చేరుకున్నారు. మార్గమంతా "భం భం భోలే.. హర హర మహాదేవ! శంభో శంకర!" అంటూ శివుని నామస్మరణతో గగనం మార్మోగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన BRS నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు స్వయంగా మహాప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ పటాన్‌చెరు అనేది మినీ ఇండియా. దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ఇక్కడ ఐక్యతతో జీవిస్తున్నారు. ఒడిశా వాసులు భక్తితో నిర్వహించిన ఈ యాత్ర పవిత్రతకు ప్రతీక. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నా సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది అన్నారు.అలాగే, ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఒడిశా సంఘ సభ్యులు, స్వయంసేవకులు, యువతకు ప్రిథ్వీరాజ్ అభినందనలు తెలియజేస్తూ, భక్తులకు శ్రావణ మాస శుభాకాంక్షలు తెలిపారు.

## నాచారం డివిజన్ వెస్లీ స్కూల్‌లో నులి పురుగుల నివారణకు మందుల పంపిణీ

నాచారం ఆగస్ట్ 11(వాయిస్ టుడే):జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1-19 పిల్లలకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ చేశారు. సోమవారం ఉప్పల్ పీహెచ్ సీ ఫార్మసీ హెల్త్ సెంటర్ ఆశ వర్కర్స్ కవిత,అలేఖ్య కలిసి నాచారం వెస్లీ స్కూల్, కమలా మెమోరియల్ స్కూల్ లో నర్సరీ చదివే విద్యార్థుల నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల అందరికి మాత్రలను పంపిణీ చేశారు.





## బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : అమీన్‌పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మంత్రులు దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి మరియు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పై బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. "కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా కమిషన్లు వసూలు చేసి ప్రజలను పీడించిన చరిత్ర మీ పార్టీదని మా కాంగ్రెస్ పార్టీ నాయకులపై చేసిన ఈ అసత్య, అనవసర వ్యాఖ్యలకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు. ని యోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాఖీ బంధన్ శుభాకాంక్షలు



నాచారం ఆగస్ట్ 11(వాయిస్ టుడే): సోదర భావానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి రక్షాబంధన్ వేడుకలను సోమవారం ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు అమర్ కు సోదర భావంతో బీఆర్ఎస్ మహిళా నాయకురాలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## బి.ఆర్.ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



కుత్బుల్లాపూర్ ఆగస్టు 11( వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లి చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13 మరియు 14 వ డివిజన్ కొలన్ నారాయణ రెడ్డి కాలనీ బి . ఆర్ . ఎస్ నాయకులు వెంకట రమణారెడ్డి జెట్టి, నరేష్ నల్లూరి మరియు శ్రీనివాస రెడ్డి చిర్ర మిత్రబృందం లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి లి ఆధ్వర్యంలో ఉపేందర్ ముసిని, అప్పారావు గరికిపాటి,పురుషోత్తం కలిమెల, శ్రీనివాస రెడ్డి పింగళి, వెంకటరామి రెడ్డి జెట్టి, రవీందర్ రెడ్డి జెట్టి, నాగరాజు కల్లె, సురేష్ కుక్కల, సీతారామి రెడ్డి జెట్టి, జనార్దన్ రెడ్డి బిజ్జుల, సత్య నారాయణ యాదవ్ దేవరబోయిన, పావం చౌదరి నల్లూరి, సుధీర్ రెడ్డి శానంపూడి, శ్రీధర్ రెడ్డి పోరెడ్డి,శ్రీనివాస రావు అన్నీ, సంతోష్ రెడ్డి కోయగూర, కైలాష్ మధురాంతకన్, కృష్ణా రాడి టేకుల, శ్రీకాంత్ రేరెడ్డి సూరం, సత్యమారాయుడు కెండపల్లి, జయపాల్ రెడ్డి పడమటి, విజయ్ కుమార్ కావూరు, లక్ష్మణ్ రెడ్డి %ూ%, నాగి రెడ్డి జొన్నల, వీరారెడ్డి గుత్తికొండ, ప్రవీణ్ రెడ్డి కోడూరు, వీరారెడ్డి దేవరపల్లి, హనుమ ప్రసాద్ వి కె ఎస్, మునిందర్ రెడ్డి కాంతాల, బద్రీ ప్రసాద్ నక్కిమ, అన్వేష్ గౌడ్, సుదర్శన్ రావు డివి, కృష్ణ కిషోర్ నల్లూరి , సింగరావు నల్లూరి, సుధా చిర్రా, ప్రమీల పెమ్మెత్స, అనంత లక్ష్మి జెట్టి, సుధీంద్ర రాజు పెనుమత్స, శ్రీనివాస్ కొండబతిమి, పెన్మెత్స సుబ్బరాజు, రవి కుమార్ రెడ్డి తీగల కాంగ్రెస్ పార్టీ లోకి చేరడం జరిగింది . ఈ కార్యక్రమంలో నఎంసీ జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, ఎంసీ మహిళ అధ్యక్షురాలు ఇందిరా కడియాల, యశోద, శ్రీదేవి మరియు పాల్గొన్నారు.



## బిజెపి నాయకులు శైలేష్ పుట్టినరోజు వేడుకలో ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి, ఆగష్టు 11(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ పరిధిలో బిజెపి నాయకులు శైలేష్ పుట్టిన రోజు వేడుకలలో పాల్గొని శాలువాతో సత్కరించి జనసేన పార్టీ కూకట్‌పల్లి ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వేముల మహేష్ , పులగం సుబ్బు, సాయి రామ్ , ఇ. సాయి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ వేదికపై గీతం అధ్యాపకుల శోధన

### కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ జర్నల్‌లో గీతం అధ్యాపకుల పరిశోధనా వ్యాసం ప్రచురణ

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం (ఈఈసీఈ) అధ్యాపకులు వి. శివప్రసాద్, ప్రొఫెసర్ కె. మంజునాథాచారి సంయుక్తంగా రచించిన పరిశోధనా వ్యాసం ప్రఖ్యాత కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ యొక్క ప్రఖ్యాత పీర్-రివ్యూడ్ జర్నల్- ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మైక్రోవేవ్ అండ్ వైర్ లెస్ టెక్నాలజీలో ప్రచురితమైనట్టు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. 'ట్రిపుల్ బ్యాండ్ సర్క్యులర్ క్వార్టర్ మోడ్ సబ్ స్ట్రేట్ ఇంటిగ్రేటెడ్ వేవ్ గైడ్ (QMSIW) 1×2 MIMO యాంటెన్నా రూపకల్పన, విశ్లేషణ' పేరిట వారు వెలువరించిన పరిశోధనా వ్యాసం ఈ ఘనత దక్కించుకున్నట్టు తెలియజేశారు.

గీతం, కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రెస్ మధ్య ట్రాన్స్ ఫార్మేటివ్ ఒప్పందం కింద శివప్రసాద్ తొలిసారి వంద శాతం వ్యాస ప్రచురణ రుసుము (ఆర్టికల్ ప్రాసెసింగ్ ఛార్జ్ - ఏపీసీ) మినహాయింపును పొందినట్టు వివరించారు. ఈ పరిశోధనా పత్రం గోల్డ్ ఓపెన్ యాక్సెస్ కింద ప్రచురితమైనందున, ప్రపంచ వ్యాప్త పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు, విద్యావేత్తలకు అందుబాటులో ఉందని పేర్కొన్నారు.



దీనిపై వ్యాస రచయితల్లో ఒకరైన శివప్రసాద్ స్పందిస్తూ, 'ఈ అవకాశం మా అధ్యయనాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిశోధకులతో పంచుకోవడానికి, ఆవిష్కరణలను వేగవంతం చేయడంలో ఓపెన్ యాక్సెస్ విలువను బలోపేతం చేయడానికి వీలు కల్పించింది' అని వ్యాఖ్యానించారన్నారు.

ఈ పరిశోధన మైక్రోవేవ్, వైర్ లెస్ టెక్నాలజీలలో పురోగతికి దోహదపడుతుందని, అత్యాధునిక పరిశోధన, అంతర్జాతీయ విద్యా సహకారానికి గీతం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తోందని తెలిపారు. విశ్వ యవనికపై గీతం బావుటా ఎగురవేసిన ఈ ఇద్దరు అధ్యాపకులను గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి, పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, సిబ్బంది అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సికింద్రాబాద్ పారడైస్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్‌లో ఐత రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రేరణాత్మక సదస్సు ఉచిత కంటి పరీక్షల శిబిరం







కూకట్‌పల్లి, ఆగష్టు 11(వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ పారడైస్ లో ఐత రమేష్ ఆధ్వర్యంలో ఆనందబాగ్, మల్కాజిగిరి స్థానిక మాతృశ్రీ విద్యాలయ విద్యార్థుల అభివృద్ధికి ఊతమిచ్చే ఉద్దేశంతో ప్రేరణాత్మక శిక్షణా తరగతిని మరియు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 9వ మరియు 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ మోటివేషనల్ స్పీకరు లయన్ శృతి రెడ్డి మోటివేషనల్ ట్రైనర్ విద్యార్థులకు లక్ష్యసాధన, సమయపాలన, స్వీయనమ్మకం, మరియు సానుకూల దృక్పథం వంటి అంశాలపై విలువైన విషయాలను వివరించారు. లయన్ సుమన్ వేల్పుల, లయన్ కోలపల్లి, లయన్ ఐత రమేష్,మరియు లయన్ శ్రీధర్ చందన్ పాల్గొన్నారు. ఈ నేపధ్యంలో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని క్లబ్ అధ్యక్షుడు లయన్ చంద్రమోహన్ నరేసేపల్లి తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సందీప్ ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ పారడై వారికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఈ తరగతిని ఎంతో ప్రేరణగా తీసుకున్నారని చెప్పారు.



## మా స్కూల్‌కు దారి ఏది...



నాచారం ఆగస్ట్ 11 (వాయిస్ టుడే): మా స్కూల్ కి దారి ఇవ్వాలి అని డిమాండ్ చేస్తూ నాచారం లో వెస్లీ స్కూల్ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు నందికొండ శ్రీనివాస్ రెడ్డి, సదానంద్ మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా దాతల సహాయం తో పేద విద్యార్థుల కోసం వెస్లీ స్కూల్ ఎయిడ్ ఎయిడ్ పాఠశాల నడుస్తుందని అలాంటి స్కూల్ కు ఈ రోజు దారి లేకుండా పోయిందని పూర్వ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ వరకు సి సి రోడ్డు వేసిన ప్రభుత్వం స్కూల్ నుండి కొద్ది దూరం వరకు వేసి ఆపేసిందన్నారు. ఎన్నో సంవత్సరాలు గా విద్యార్థులు నడుస్తున్న దారి లో ఒకరు తమ జాగా అంటూ కాంపౌండ్ వాల్ కట్టుకోగా మరొకరు ఏకంగా భవన నిర్మాణానికి శ్రీకారం చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణ ముందు నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులు తమ పాఠశాల దారి ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అట్టి నిర్మాణాలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని, పేద విద్యార్థుల పాఠశాల కు దారి చూపాలని పూర్వ విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ వరలక్ష్మి, రిటైర్డ్ పి ఈటి ఇమన్యూల్, స్కూల్ టీచర్ కోటేశ్వర్, స్కూల్ పూర్వ విద్యార్థులు బీ విశ్వం గౌడ్, జి ప్రభాకర్ గణేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను జరుపుకోవాలి

### సుల్తాన్ బజార్ ఏసీపీ ఎం.మట్టయ్య



హైదరాబాద్, ఆగస్టు 11: భక్తి శ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని సుల్తాన్ బజార్ ఏసీపీ ఎం.మట్టయ్య భక్తులకు సూచించారు. సెంట్రల్ పీస్ కమిటీ ఈస్ట్ జోన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శరత్ శ్యామ్ నేతృత్వంలో వినాయకచవితి, మిలాద్ ఉన్ నబి పండుగల సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా చూడాలని కోరుతూ సుల్తాన్ జార్ ఏసీపీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో ముఖ్యంగా నారాయణగూడ, సుల్తాన్ బజార్, అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధి లోని వివిధ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు సరిగ్గా పనిచేయడం లేదని, వాటిని సరిచేసి పనిచేసేలా చూడాలని వారు ఏసీపీని కోరారు. కార్యక్రమంలో సెంట్రల్ పీస్ కమిటీ ప్రతినిధులు మధుసూదన్ సోమాని, యూనుస్, ఆడ్వొకేట్ సత్యనారాయణ, బసంతి కౌర్, శ్రీలత, వంజరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మంచు లక్ష్మి విద్యార్థినులకు స్మార్ట్ క్లాసులు, ఆరోగ్య కిట్లు పంపిణీ



చేవెళ్ల... ఆగస్టు 11(వాయిస్ టుడే)శంకర్ పల్లి మండలం జన్వాడ ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే కాలే యాదయ్య, సినీ నటి మంచు లక్ష్మి (టీచ్ ఫర్ చేంజ్), రత్న రెడ్డి (వేని రావు ఫౌండేషన్) కలిసి బాలికలకు శానిటరీ ప్యాడ్స్, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒక డిజిటల్ స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభించారు. గతంలో 45 స్మార్ట్ క్లాస్‌రూమ్‌లను ఏర్పాటు చేసిన ఈ సంస్థలు, జన్వాడలో మరో 2 స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేయనున్నాయి. ఈ డిజిటల్ తరగతులు విద్యను మరింత ఆసక్తికరంగా, అందుబాటులోకి తెస్తాయని ఎమ్మెల్యే యాదయ్య పేర్కొన్నారు.



## శంకర్ పల్లి పట్టణం లోని చెరువును తలపిస్తున్న రిత్విక్ కాలనీ ప్రధాన రోడ్డు

చేవెళ్ల... ఆగస్టు 11(వాయిస్ టుడే)శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో గల రిత్విక్ కాలనీ లో సీసీ రోడ్డు నిర్మాణం కోసం మే నెల చివరి వారంలో శంకుస్థాపన జరిగింది. కాగా ఇప్పటివరకు రోడ్డు పూర్తి చేయకపోవడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సీసీ రోడ్డు నిర్మాణం కోసం తవ్విన కాలనీ రోడ్డులో చిన్నపాటి వర్షానికి రోడ్డు వరదను తలపిస్తున్నది. వర్షం తగ్గిన తర్వాత నీరు రోడ్డుపై అలాగే నిల్వ ఉండడం వల్ల కాలనీవాసులు రాకపోకలకు చాలా ఇబ్బంది గురవుతున్నారు. విద్యార్థులు స్కూలుకు వెళ్లి రావాలన్న, కాలనీవాసులు బయటికి వెళ్లి రావాలన్న నిల్వ ఉన్న నీరు లో నుండి నడవాల్సి వస్తున్నది. రోడ్డుపై నిల్వ ఉన్న నీటి వల్ల దోమలు వృద్ధి చెంది కాలనీవాసులు డెంగు, మలేరియా వంటి విష జ్వరాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. కాలనీ ప్రధాన రోడ్డు నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తిచేయాలని అధికారులను కాలనీవాసులు కోరుతున్నారు.

## పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### మహా ధర్నా కార్యక్రమంలో టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ డిమాండ్

హుజురాబాద్ ఆగస్టు 11 (వాయిస్ టుడే) : సోమ రోజు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమన్వయ సమితి ఇచ్చిన పిలుపుమేరకు హైదరాబాదులో నీ ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన మహాధర్నాలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, ప్రధాన కార్యదర్శి గడ్డంఅశోక్,గౌరవ అధ్యక్షుడు కట్ట నాగభూషణాచారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము పెన్షనర్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా, పురువృద్ధులైనటువంటి పెన్షనర్స్ కు వైద్య పరంగా నగదు రహిత వైద్య సౌకర్యాన్ని రాష్ట్రములోని అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ లో అందించాలని, ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ కు పెన్షనరీ బెనిఫిట్స్ దశలవారీగా కాకుండా ఒకేసారి విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలుపరుస్తూ, నూతన పి ఆర్ సి జూలై 2023 నుండి పెన్షనర్స్, ఉద్యోగ, ఉపాధ్యాయులకు వర్తించే విధంగా జీవో విడుదల చేయాలని ,పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను ఇంకా పెండింగులో ఉంచకుండా




వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఈ మహా ధర్నా కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బొంగోని వెంకటయ్య, గరిగే చంద్రయ్య, మారేపల్లి మొగిలి,పెద్దపేట రమేష్, శనిగరం నరేందర్, చీకట్ల సమ్మయ్య, మండల వీరస్వామి, తాటిపాముల కనకయ్య, చొల్లేటి మల్లారెడ్డి,గాజర్ల బుచ్చి రాజం,భారత ప్రభాకర్, గూడూరి స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనవాసాల మీదుగా వేస్తున్న హై ఓల్టేజ్ లైన్పై హెచ్ఆర్సిలో ఫిర్యాదు



నాచారం ఆగస్ట్ 11(వాయిస్ టుడే): రెసిడెన్సీయల్ ఏరియాలో హై ఓల్టేజ్ పవర్ లైను అనుమతించకుండా అధికారులకు ఆదేశాలివ్వాలనీ కోరుతూ చెందిన యంగ్ మెన్ యూత్ అసోసియేషన్ నాయకులు రాష్ట్ర మానవ హక్కుల కమీషన్కు ఫిర్యాదు చేశారు. సోమవారం అసోసియేషన్ నాయకులు సి. ప్రవీన్ మాట్లాడుతూ ఇటీవల నూతనంగా నిర్మాణం చేసిన బహుళ అంతస్తులకు(రెండు అపార్టుమెంట్స్) కు అవసరమైన విద్యుత్ సరఫరా కోసం కాంట్రాక్టర్లు విద్యుత్ అధికారులతో కుమ్మక్కై జనవాసాల మీదుగా నిబంధనలకు విరుద్ధంగా హై ఓల్టేజ్ పవర్ లైన్ తీసుకెళ్తున్నారు. దీనికిగాను స్థంభాలను సైతం ఏర్పాటు చేశారన్నారు. ఇండ్లపై నుంచి హై ఓల్టేజ్ లైన్ వేయడం వలన భవిష్యత్లో తమ ఇండ్లను పై అంతస్తు నిర్మాణం చేసుకునే అవకాశం లేకుండా పోతుందన్నారు. దీంతో పాటుగా ఆ లైన్ ద్వారా స్థానికులకు రేడియేషన్ వంటి అనేక అనర్థాలు, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ విషయమై జీహెచ్ఎంసీ అధికారులకు, విద్యుత్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. దీనిపై తమకు న్యాయం చేయాలనీ కోరుతు రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ ను ఆశ్రయించినట్లు ప్రవీన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యంగ్ మెన్ యూత్ అసోసియేషన్ నాయకులున్నారు.

## టీడీపీ నియోజకవర్గం అధినేత్రి నందమూరి సుభాషిణి మర్యాద పూర్వకంగా కలసి సోదర భావంతో రాఖీ కట్టి స్వీట్లు పంచారు



కూకట్ పల్లిబీ ఆగష్టు 11(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని టీడీపీ పార్టీ ఇంచార్జి నందమూరి సుభాషిణి నానక్ రామ్ గూడ లోని నివాసంలో మూసాపేట్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఉప్పు రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిసిన సందర్బంగా నందమూరి సుభాషిణి సోదరి భావంతో రాఖీ కట్టి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందించారు.

## సీఎం సహాయ నిధి మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేత

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, ఆగష్టు 11(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట ఫతేనగర్ డివిజన్ సోమవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు చేతుల మీదుగా సీఎం ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేసిన ఎల్ ఓ సి పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ నేపధ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ కు చెందిన కోవూరు రాకేష్ కుమార్ ( తండ్రి : వెంకటేశ్వరలు) ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 3 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే కృష్ణారావు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు రచ్చా గౌడ్ తదితరులు పాల్గొన్నారు/




## ఘనంగా తూము శైలేష్ కుమార్ జన్మదిన వేడుకలు

### ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన పగడాల వెంకటేష్ మిత్ర బృందం

కూకట్‌పల్లి, ఆగష్టు 11(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని వాస్తవ్యులు తూము శైలేష్ కుమార్ జన్మదిన సందర్బంగా పగడాల వెంకటేష్ మిత్ర బృందం ఆద్వర్యంలో సోమవారం వారితో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పెరుమళ్ళ అభిమన్యు, కాశెట్టి రామకృష్ణ, వాసు, సాయి, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు నాగమణి మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం వడ్లగూడెం గ్రామానికి చెందిన పార్టీ నాయకురాలు,ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు నాగమణి మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తంచేశారు. తెలంగాణ ఉద్యమ వ్యాప్తికి, పార్టీ వ్యవస్థాపన నుంచి ఇప్పటిదాకా నాగమణి చేసిన కృషి,సేవలు మర్చిపోలేనివని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఆమె మృతితో శోకతప్త హృదయులైన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ రవిచంద్ర ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## మున్నూరు కాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడినీ శాలువతో సన్మానించిన సంఘ నాయకులు

జమ్మికుంట ఆగస్టు 11 (వాయిస్ టుడే): మున్నూరు కాపులందరూ ఐక్యమత్యంతో ఉండాలి అని మున్నూరు కాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ఏ బూసి శ్రీనివాస్ అన్నారు. మున్నూరు కాపు సోదరులందరూ ఏకతాటి పైకి వచ్చి ఐకమత్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోవచ్చునని ఏబూసి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సంఘ నాయకులు ఏ బూసి శ్రీనివాస్ ను శాలువాతో ఘన సన్మానము చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్నూరు కాపు కులస్తులను సంఘటితపరిచి ,వారి ఐక్యత కొరకు పాటుపడతానన్నారు. కుల ఐక్యత అనేది చారిత్రక ,సామాజిక ,రాజకీయ పరంగా చాలా ముఖ్యమైన అంశమని అన్నారు. ఈ కార్యక్రమంలో పొనగంటి కుమార్, సల్ల రవి, ఏబూసి అజయ్ కుమార్, సల్ల శ్రీనివాస్, ఏబూసి మహేందర్, ఏబూసి అన్వేష్, సల్ల మహేష్, ఏబూసి అభిలాష్, సల్ల శ్రావణ్ కుమార్, ఏబూసి వినయ్ కుమార్, ఏబూసి విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ, ఆహ్వానం

హుజురాబాద్ ఆగస్టు 11(వాయిస్ టుడే): హుజురాబాద్ పట్టణంలోని స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్లో ప్రబోధా సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హుజరాబాద్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో టెట్రా స్కూల్ ఆవరణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆగస్టు నెల శనివారం 16 వ తేది వరకు శ్రీకృష్ణుని పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, అనంతరం 19వ తేదీ మంగళవారం రోజున ఊరేగింపు నిర్వహిస్తున్నట్లుగా వారు తెలిపారు. ఈ వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ ఆవిష్కరించడం జరిగినది. కమిటీ నిర్వాహకులు సభ్యులు అందరూ కలసి ఆయనను ముఖ్య అతిథిలుగా రావాల్సిందిగా కోరారు. ఈ కార్య క్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి-ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి,సభ్యులు సతీష్ చారి, గోపికృష్ణ, తిరుపతి, సంతోష్, శ్రీదేవి, రాధిక, పాల్గొన్నారు



## అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలి

### బాలయ్యపల్లిలో పంచాయతీ కోసం స్థల పరిశీలన

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్, ఆగస్టు 11(వాయిస్ టుడే): అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలం బాలయ్యపల్లిలో నూతనంగా నిర్మించతలపెట్టిన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఆయన పరిశీలించారు. అలాగే గ్రామంలోని పలు వార్డుల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. చేపట్టిన పలు పనుల ప్రగతిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములైనప్పుడే శీఘ్రగతిని ప్రగతి సాధించవచ్చన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీరాజ్ ఏఈ సురేందర్ రెడ్డి, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్,పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,చింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, పోలు రాము, రమేశ్, గ్రామశాఖ అధ్యక్షులు గోదారి చిట్టిబాబు,పెంట వినోద్ కుమార్, కాసర్ల సంపత్,రొడ్డ సాగర్ తోపాటు పార్టీ కార్యకర్తలుగ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆరు గ్యారెంటీల అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్

రామడుగు, ఆగస్టు 11(వాయిస్ టుడే): రామడుగు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రామడుగు మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారంటీ లు అమలు చేయాలని పోచమ్మ చౌరస్తా నుంచి బిజెపి కార్యకర్తలు భారీ ర్యాలీ తో ఎంపీడీవో కార్యాలయం చేరుకోవడంతో పోలీసులు అడ్డగించారు. ఎంపీడీవో వినతి పత్రం అందజేశారు అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని అర్హులైన మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా 2500/- రులు నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలి. రైతులకు అన్నీ రకాల వడ్లకి 500/- బోనస్ వెంటనే అందించాలి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో మొదటి విడత సాయం అందించాలని. 2 లక్షల ఉద్యోగాల ప్రకటన విడుదల చేయాలి వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు పింఛన్లు మంజూరు చేయాలి. వృద్ధాప్య 4000/- రులు మరియు వికలాంగులకు 6000/- రుల పెన్షన్ అమలు చేయాలని లేనియెడలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూరిల శ్రీకాంత్ గౌడ్,దళిత మూర్తి అధ్యక్షులు సంటి జితేందర్, యువమోర్చా మండల అధ్యక్షులు దురిశెట్టి రమేష్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామ్ వేముల కుమార్, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ దయాల రాజు కుమార్, ఎడవెల్లి లక్ష్మణ్ అక్షయ్, కార్పోక అంజి బాబు, భాస్కర్, రవి శ్రీధర్, ఎల్లయ్య, ప్రభాకర్, కరుణాకర్ మహేష్, మల్లేశం, అభిషేక్ రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పకడ్బందీ ప్రణాళికతో కరీంనగర్ అభివృద్ధి

### మానేరు రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేస్తాం.

### ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.

### సుడా వాణిజ్య భవన సముదాయ నిర్మాణం,ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన..



కరీంనగర్,ఆగస్టు 11(వాయిస్ టుడే): పకడ్బందీ ప్రణాళికతో కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, ఒక మాడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కరీంనగర్ లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన సుడా వాణిజ్య భవన సముదాయ నిర్మాణం,ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ ఆధునీకరణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు,ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ హాజరయ్యారు. దాదాపు 4.79 కోట్లతో మౌలిక వసతుల కల్పన,ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. నాలుగు కోట్లతో సుడా వాణిజ్య భవన నిర్మాణాన్ని చేపడుతు న్నామని తెలిపారు. ప్రస్తుతం రెండు కోట్లు మంజూరు అయ్యాయనీ, వాటితో పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ పనులు79 లక్షలతో చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించిన పనులు నాణ్యతతో చేపట్టేలా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలని సూచించారు. పనులు వేగవంతంగా చేపట్టి త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నగరంలో మిగిలిపోయిన పనులకు ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామనీ,ఆ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చూస్తామన్నారు. అదేవిధంగా కరీంనగర్ కు తలమానికంగా నిలిచే మానేర్ రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్ శాతవాహన యునివర్సిటీ లో తాము ఏర్పాటు చేసిన గ్రూపులతోనే యూనివర్సిటీ రన్ అయిందనీ,తమ ప్రభుత్వం వచ్చాక శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## నవాబుపేట టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేసిన బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్

కరీంనగర్ రూరల్, ఆగస్టు 11(వాయిస్ టుడే): కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే సరస్వతీ పుత్రులందరికీ , విద్యార్థినీ, విద్యార్థులకు మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని,ఆ ప్రోగ్రాంలో భాగంగానే నవాబుపేట ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను అందించడం జరిగిందని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురుశెట్టి సంపత్ తెలిపారు. ఈ సందర్భంగా దుర్సెట్టి సంపత్ మాట్లాడుతూ ప్రధానమంత్రి “నరేంద్రమోదీ కానుక” పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని,ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక,ఆటోలు,బస్సులు వెళ్లే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శక్తి కేంద్ర ఇన్చార్జి,మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,మండల దళిత మోర్చ అధ్యక్షుడు అయిల పాక సాగర్. మండల బీజేవైఎం కార్యదర్శి గుళ్ళ సాయి కృష్ణ. మాజీ వార్డు మెంబర్ మాడ శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి సంపత్,బూత్ అధ్యక్షులు ఎన్నం సంతోష్,గుళ్ళ రాజు,గుళ్ళ సంతోష్, బీజెపీ నాయకులు గుళ్ళ వెంకటేశం. ఇనుగల సంపత్ రెడ్డి ,పిల్లి రమేశ్,బొల్లి శ్రీకాంత్,ఎర్రోజు సాయికృష్ణ ,బుర్ర సాయికుమార్, విద్యార్థుల తల్లి దండ్రులు, గ్రామస్థులు. పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే



కరీంనగర్, ఆగస్టు 11(వాయిస్ టుడే): ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణికి అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు తరలివచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటవెంటనే పరిశీలించి వాటిని పరిష్కరించాలనిసూచించారు. ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్లో పెట్టవద్దని,వాటికి సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 231 ఫిర్యాదులు వచ్చాయి. వీటిపై ప్రత్యేక దృష్టించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. తెలంగాణ యువతకు ప్రభుత్వం కల్పిస్తున్న అత్యధునిక నైపుణ్యం శిక్షణ సంస్థలు (ఏటీసీలు) సంబంధించిన పోస్టర్లను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు ఆర్డీవోలు కే మహేశ్వర్,రమేష్ పాల్గొన్నారు.

# కాంగ్రేస్ ఎన్నికల హామీలు నెరవేర్చాలి

### స్థానిక సమస్యలపై నిరంతర పోరుకు సిద్ధం

### నిరసన ర్యాలిలో మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్




శంకరపట్నం,ఆగస్టు 11(వాయిస్ టుడే): గత ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగావ్యవహరిస్తుందని, మండలంలో పేరుకు పోయిన పలు సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చొరవ చూపాలని బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనీల్ డిమాండ్ చేశారు. మండలంలో వివిధ గ్రామాలలో గత కొన్ని రోజులుగా పేరుకుపోయిన ఈ క్రింది సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ శంకరపట్నం బిజెపి మండల శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,జిల్లా అధికారిక ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి లు మాట్లాడుతూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి కరీంపేట వరకు రోడ్డు వెడల్పు వెంటనే చేపట్టాలని, కన్నాపూర్, రాజాపూర్, కాచాపూర్ మరియు గద్దపాక గ్రామాల మీదుగా ఉన్న బిటి రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని,ఎమ్మెల్యే ఎన్నికల హామీలలో భాగంగా సంవత్సరంలోపే నిర్మాణం చేపడతానన్న కన్నాపూర్ నుండి అర్కండ్ల వెళ్లే వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని, కేశవపట్నం వయా పాపయపల్లి నుండి ఎగ్లాస్ పూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ముత్తారం నుండి ఎరడపల్లి వరకు బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, లింగాపూర్ నుండి పోతిరెడ్డిపేట వరకు బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అసంపూర్తిగా నిర్మించిన అరుంధతి కళ్యాణమండపాన్ని రాష్ట్రప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని, గుడాటిపల్లి నుండి మెట్పల్లి వరకు బిటి నిర్మాణం చేపట్టాలని,అలాగే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు,క్లోరినేషన్, మరియు దోమల నివారణకు దోమల మందు స్ప్రే చేయించాలని డిమాండ్ చెశారు. ఇట్టి సమస్యల పరిష్కారానికి మానకొండూరు శాసనసభ్యులు వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేయించి పనులు పూర్తి చేయించాల్సిందిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆయా గ్రామాల ప్రజలతో అతి త్వరలో మండల స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, నాయకులు దొంగల రాములు, జంగ జైపాల్, దాసారపు నరేందర్, రాసమల్ల శ్రీనివాస్,కనకం సాగర్, బిజిలి సారయ్య, పడాల వెంకటలక్ష్మి, ఇంద్రసేనారెడ్డి. గౌరవేని శ్రీనివాస్, చెర్ల శ్రీనివాస్, అంతం రాజిరెడ్డి,ఐలయ్య. సుదగోని శ్రీనివాస్,పెసరి వీరార్జున్, నిమ్మశెట్టి సంపత్. దాసరి సంపత్, కాంతాల రాజిరెడ్డి, బొజ్జ సాయి,నూనె కొండల్ రెడ్డి,బోడ చుక్కల శ్రీకాంత్, పోతునూరి రాజు, తుమ్మరాజు, గూళ్ళ రాజు,నరసయ్య. రాజేందర్, అరవింద్. శ్రీకాంత్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు తోట అనిల్,రవి, రాజు. సతీష్. సాగర్. శ్రీకాంత్. బిట్టు. సందీప్. తిరుపతి



# వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

## విద్యుత్ సూపరింటెండెంట్ విజేందర్ రెడ్డి

వాయిస్ టుడే తొర్రూర్ ఆగస్టు 11: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని మహబూబాబాద్ విద్యుత్ శాఖ సూపర్ ఇండెంట్ పి విజయేందర్ రెడ్డి అన్నారు సోమవారం మండలంలోని హరిపిరాల సబ్ స్టేషన్ నుండి 33/11 కెవి నుండి బొమ్మకల్ సబ్ స్టేషన్ వరకు 33/11 కెవి లైన్ 5.5 కిలోమీటర్ల పొడవుతో నూతన లైను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన లైన్ వలన చిన్న వంగర కు గాని బొమ్మకల్ సబ్ స్టేషన్ కు గానీ ఏదైనా 33కేవీ లైన్ బ్రేక్ డౌన్ అయిన కూడా వెంటనే కరెంట్ అంతరాయం లేకుండా ఇవ్వొచ్చని సూపరింటెండింగ్ ఇంజనీర్ గారు తెలియ చేశారు. ఈ కొత్త 33కేవీ లైన్ ప్రారంభించడం వలన వినియోగదారులకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ . రవి . ఏ డి ఈ చలపతి రావు మరియు ఏఈ మహేష్ మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణతో ఆరోగ్యం



తొర్రూరు, ఆగస్ట్ 11 వాయిస్ టుడే : నులిపురుగుల నివారణతోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు పేర్కొన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కమిషనర్ శ్యాంసుందర్, వైద్యాధికారి జ్వలితతో కలిసి డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడారు. ఏడాది పిల్లల నుంచి 19 ఏళ్ల వరకు ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజల్ మాత్రలను వేసుకోవాలని కోరారు. ఈ మాత్రలతో పిల్లల్లో నులి పురుగుల సమస్య, రక్తహీనత, బుద్ధి మాంద్యం, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. 1 నుంచి 2 సంవత్సరాల్లోపు పిల్లలకు 200 మి.గ్రా, 3 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు 400 మి.గ్రా ఆల్బెండజోల్ మాత్రలు మధ్యాహ్నం భోజనం తరువాత వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జెల్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదబిడ్డల విద్యాభివృద్ధికి పాటుపడాలి



తొర్రూరు, ఆగస్ట్ 11 వాయిస్ టుడే : ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద బిడ్డల విద్యాభివృద్ధికి పాటుపడాలని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. మండలంలోని గోపాలగిరి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం శ్రీ ప్రియ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ అనిల్ కుమార్ భూక్యా విద్యార్థుల దాహార్తి తీర్చేందుకు రూ. 16 వేల విలువచేసే వాటర్ ట్యాంక్ సామాగ్రి,సీలింగ్ ఫ్యాన్ విరాళంగా అందించారు. సోమవారం గోపాలగిరి ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ బుచ్చయ్య, హెచ్ఎం ప్రేమలతకు డాక్టర్ అనిల్ కుమార్ సదరు సామాగ్రి అందజేశారు.

ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల బాగు కోసం దాతలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పేద బిడ్డలను ఉన్నతులుగా మార్చేందుకు దాతలు చేస్తున్న ప్రయత్నం ప్రశంసనీయమన్నారు. దాతలు చేపడుతున్న విద్యా సేవా కార్యక్రమాలు ప్రభుత్వానికి ప్రేరణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద బిడ్డల అభివృద్ధికి ఆంగ్ల మాధ్యమంలో విద్య, ఉచితంగా పాఠ్య నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. విద్యారంగంపై ప్రభుత్వానికి ప్రత్యేక విజన్ ఉందన్నారు. విద్యార్థులకు డాక్టర్ సేవలందించేలా కృషిచేసిన రాకేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త యనమల రాకేష్, ఉపాధ్యాయులు నస్రీన్, ప్రసాద్, వసంత రాణి, సి అర్ పి భాస్కర్, స్థానికులు లక్ష్మీ ప్రసన్న కుమార్, యాకయ్య, హనుమంతు, ప్రమీల, మమత తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**ఆలయ ప్రాంగణాలలో రాజకీయ,సామాజిక,ఆధ్యాత్మిక ఫ్లెక్సీలకు అనుమతి లేదు**

**జాతరలో డిజేల నిర్వహణకు పూర్తి నిషేదం: సీఐ చరమందరాజు**

హుజూర్ నగర్ ఆగస్టు 11 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలో త్వరలో జరగనున్న ముత్యాలమ్మ జాతర ప్రశాంతంగా జరుపుకోవడానికి పట్టణ ప్రజలంతా సహకరించాలని హుజూర్ నగర్ సీఐ జి చరమందరాజు అన్నారు.సోమవారం స్థానిక సిఐ కార్యాలయంలో ముత్యాలమ్మ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ నెల 17,18 తేదీలలో జరుగు ముత్యాలమ్మ జాతర 21 వ తేదీన జరగనున్న కనదుర్గమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా..గత ఏడాది మాదిరిగా ప్రణాళిక బద్దంగా జాతర నిర్వహించాలని సూచించారు..అదే విధంగా రెండు ముత్యాలమ్మ ఆలయాలు ,కనక దుర్గమ్మ ఆలయ ప్రాంగణాలలో ఎటువంటి రాజకీయ,సామాజిక,ఆధ్యాత్మిక సంబందింత ఫ్లెక్సీలు పెట్టరాదని చెప్పారు.జాతరలో డిజేలకు అనుమతి లేదని అన్నారు. జాతర కావలసిన బందోబస్తును ఏర్పాటు చేస్తామని కమిటి సభ్యులకు తెలిపారు.

# విద్యార్థులు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

**నులి పురుగుల నివారణ మాత్రలు అందరికీ పంపిణీ చేయాలి**

**పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం**

**విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించాలి.**

**కలెక్టర్ పమేలా సత్పతి**




కరీంనగర్, ఆగస్టు 11(వాయిస్ టుడే): 01 నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారందరికీ తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. విద్యార్థులు పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్లోని సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.జిల్లా అధికారులతో కలిసి పాఠశాలకు చెందిన బాలబాలికలకు నులి పురుగుల నిర్మూలన కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 01-19 వయస్సు కలిగిన బాలబాలికలకు నులి పురుగుల నివారణ మాత్రలు వేయాలని సూచించారు.ఏ ఒక్కరు కూడా తప్పిపోకుండా అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడిలలో పిల్లలకు ఈ మాత్రలు వేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలనీ, విద్య, వైద్యారోగ్య శాఖల అధికారులను ఆదేశించారు.ఒకవేళ ఏవైనా కారణాల వల్ల ఎవరైనా తప్పిపోతే, మలి విడతగా చేపట్టే కార్యక్రమంలో తప్పనిసరిగా వారికి ఆల్బెండజోల్ మాత్ర వేసేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమం నూటికి నూరు శాతం విజయవంతమయ్యేలా వైద్య, విద్యా శాఖతో పాటు ఐసీడీఎస్, సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నులి పురుగుల వల్ల పిల్లల ఎదుగుదల లోపించడం,మందబుద్ధి, రక్తహీనత, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలకు లోనవుతారని అన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతియేటా ఫిబ్రవరి,ఆగస్టు మాసాలలో రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయిస్తోందని తెలిపారు. ఈ మాత్ర వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని,ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. కాగా,విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని, ఆహార పదార్థాలు తినే ముందు చేతులను చక్కగా శుభ్రం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు అపరిశుభ్రంగా ఉండడం వల్ల అనారోగ్యాలు దరిచేరుతాయని, దీంతో చదువుపై ఆసక్తి ఉండదని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలని, భోజనం చేసే ముందు కాళ్లు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. పండ్లు కూరగాయలు కోసేముందు నీటితో శుభ్రం చేయాలని తెలిపారు.



# బిజెపి బీసీలకు వ్యతిరేకం

**పోరాటాల ద్వారానే రిజర్వేషన్లు సాధ్యం**

**ములకలపల్లి రాములు పిలుపు**

కోదాడ , ఆగస్టు 11(దక్షిణాది న్యూస్): కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీలకు వ్యతిరేకమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కోదాడ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా అంతరం డి టి దుగ్యాల సతీష్ గారికి మెమోరం అందజేయడం జరిగింది. ఈసందర్భంగా రాములు మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ తన మూల సిద్ధాంతంలోనే రిజర్వేషన్లకు వ్యతిరేకమని రాజ్యాంగబద్ధంగా సంక్రమించాల్సిన రిజర్వేషన్లను మోడీ సర్కార్ అడ్డుకుంటుందని ఆయన విమర్శించారు తెలంగాణ పట్ల మోడీ సర్కార్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడం ద్వారా స్థానిక సంస్థలతోపాటు విద్యా ఉద్యోగాల్లో ఉపాధిలో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేంత వరకు ఐక్య ఉద్యమాలు చేస్తామని పోరాటాల ద్వారానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమని అందుకు పోరాటాలకు సిద్ధం కావాలని రాములు పిలుపునిచ్చారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించేందుకు ఎస్సీ, ఎస్టీ బీసీలు సకల జనులంతా ఐక్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు జుట్టు కుంట బసవయ్య బీసీ సంఘం నాయకులు బత్తుల ఉపేందర్ కోదాడ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే సైదా సిపిఎం నాయకులు దేవర వెంకటరెడ్డి సిపిఎం కోదాడ మండల నాయకులు మన్యం వెంకటయ్య పట్టణ కమిటీ సభ్యులు దాసరి శీను ఎస్.కె రహిమాన్ మరియన్న జంగాపల్లి సాయి వి రాముడు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రూ. 22 లక్షల గంజాయి పట్టివేత

**ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు కారులో తరలిస్తున్న 43 కేజీల గంజాయి స్వాధీనం.**

**కారుతో పాటు రాజస్థాన్‌కు చెందిన వ్యక్తి అరెస్టు..**




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 11: ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు కారులో తరలిస్తున్న 43 కేజీల గంజాయిని తరలిస్తుండగా ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీమ్ పట్టుకున్నారు.

పట్టుకున్న గంజాయి విలువ రూ.22 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. హైదరాబాద్‌కు చెందిన ఒక అద్దెకారును కిరాయికి తీసుకొని కారులో ఒరిస్సా ప్రాంతానికి వెళ్లి అక్కడి నుంచి కారులో 43 కిలోల గంజాయిని తీసుక వస్తు ఉండగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీం కు పట్టుబ డ్డాడు.సురేందర్ సింగ్ (23) రాజ్‌కోట్, రాజస్థాని స్వంత స్వగ్రామం. కాని చాల కాలంగా హైదరాబాద్‌లో నివాసముంటున్న సురేందర్ గత కొంత కాలంగా గంజాయి అమ్మకాలు సాగిస్తున్నాడని విచారణలో వెల్లడయ్యింది. భద్రాచలం ఇసుక స్టాండ్ సమీపంలో ఎన్ఫోర్స్‌మెంట్ ఖమ్మం టీమ్ ఎస్సై శ్రీధర్‌రావు, హెడ్‌కానిస్టేబుళ్లు ఎంఎ ఖరీమ్, జి . బాలు, కానిస్టేబుళ్లు వెంకట్, సుధీర్, హరిష్, వీరబాబు, ఉపేందర్‌లు కలిసి పక్కా సమాచారం మేరకు వాహనాల తనిఖీలు చేపట్టారు.తెలంగాణకు చెందిన కారులో గంజాయిని స్వాధీనం చేసుకొని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. గంజాయిని పట్టుకున్న ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌ను ఎన్‌ఫో ర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి .గణేష్ అభినందించారు.

# సెలవులకు ఊరెళ్తున్నారా జరభద్రం

**ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు చేసేవారు పోలీస్ వారికి సమాచారం అందించండి: ఎస్పీ రోహిత్ రాజు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 11: వరుసగా సెలవులు రావడంతో చాలా మంది దూర ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని,ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.ఈ నెల 15,16 17 తారీఖులలో వరుస సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,జిల్లా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.అంతర్రాష్ట్ర దొంగల ముఠా మన జిల్లా పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు పోలీసు వారికి సమాచారం అందిందని తెలిపారు.ఈ దొంగల ముఠా తాళం వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పోలీసు శాఖ తరపున రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు.ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పలు సూచనలు చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదన్నారు.విలువైన వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని సూచించారు.ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం అన్నారు.ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు,డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు తమ దగ్గరే పెట్టుకోవాలని సూచించారు.ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభమని తెలిపారు.ఇండ్లలో,కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ముఖ్యంగా మన జిల్లాలోని సింగరేణి, కేటీపీఎస్, నవభారత్, ఐ టి సి బి టి పి ఎస్ ఇతర ప్రభుత్వ ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు తమ ఉద్యోగుల నివాస కాలనీలలో,గేటెడ్ కమ్యూనిటీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని,పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు.అనుమానాస్పద,కొత్త వ్యక్తుల కదలికలపై జిల్లా కమాండ్ కొంట్రోల్ నంబరు 8712682128 నకు గానీ,డయల్ 100 నకు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 11: కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరగనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి, పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులతో సన్నాహక సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రగతి మైదానంలో ప్రధాన వేదిక, సీటింగ్, అతిథుల వసతులు సక్రమంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం దృష్ట్యా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. వేడుక ప్రాంగణంలో 108 అంబులెన్స్, వైద్య బృందాలను సిద్ధంగా ఉంచి, అవసరమైన మందులు, ప్రథమ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖకు ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని, అలాగే వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, అటవీ, విద్య, వైద్యం, పంచాయతీరాజ్, ఆర్టీసీ తదితర శాఖల పనితీరును ప్రతిబింబించే స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం అధికార అతిథులకు ఆహ్వానాలు పంపించడంతో పాటు, జాతీయ పతాకం గౌరవానికి భంగం కలగకుండా అన్ని ఏర్పాట్లలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ద్వారా దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటికలు నిర్వహించి జాతీయ భావన పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగుల పేర్లను నిర్ణీత గడువు లోపు సమర్పించాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విజయవంతంగా సాగేందుకు కృషి చేయాలని, జిల్లా ప్రజల్లో జాతీయ భావన పెంపొందేలా వేడుకలు నిర్వహించాలన్నది కలెక్టర్ ఆదేశించారు.

# మారుమూల గిరిజన ప్రాంతాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి జిల్లా కలెక్టర్

## ఇప్పటికే ప్రభుత్వం గిరిజన ప్రాంతాలకు మెరుగైన సేవలు అందిస్తుంది

## గిరిజన ప్రజలకు నైస్ స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం సంతోషకరం

## గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందించాలి కలెక్టర్ ఇలా త్రిపాటికి




నాగార్జునసాగర్ ఆగస్టు 11 : మారుమూల గిరిజన ప్రాంతాలు, చెంచుగూడెంలు,పెంటల్లో నివసించే గిరిజనులకు సరైన వైద్య సేవలు అందక ఇబ్బంది పడకుండా వారికి మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా కృషి చేస్తున్న నైస్ స్వచ్ఛంద సంస్థ జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాలలో గిరిజనులకు వైద్య పరమైన సేవలలో సహకరించేందుకు ముందుకు వచ్చింది,ఈ విషయమై సోమవారం జిల్లా కలెక్టర్ నాగార్జునసాగర్ నందికొండ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో సంబంధిత జిల్లా అధికారులు,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముందుగా నైస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రాఖీ మాట్లాడుతూ ఇప్పటివరకు వారు పనిచేసిన నాగర్ కర్నూల్ జిల్లా అప్పాపూర్, రాంపూర్ చెంచుపేట లతోపాటు,5 రాష్ట్రాలలో గిరిజనుల ఆరోగ్యానికై పనిచేసిన అనుభవాలను వివరించారు. చెంచులు గిరిజనులకు అవసరమైన వైద్య సహాయాలను గుర్తించి వారికి అందించడంలో తమ సంస్థ ప్రత్యేక కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.చెంచుపెంటల్లో మౌలిక సదుపాయాల లేమితో వివిధ రకాల ఆరోగ్య సమస్యలు వచ్చేందుకు అవకాశం ఉందని,తాగునీరు,శానిటేషన్ వంటి సమస్యలతో పాటు,ఆరోగ్యం ముఖ్యమని తెలిపారు.

చిన్న పిల్లలు,గర్భిణీ స్త్రీలు, బాలింతలు,వృద్ధులు అందరికీ సరైన వైద్య సదుపాయంతో పాటు,ఇతర సౌకర్యాల విషయంలో తాము సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు,అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వపరంగా అవసరమైన వైద్య సదుపాయాలు కల్పిస్తున్నప్పటికీ ఇంకా కొన్నిచోట్ల కొన్ని సేవలలో ఇబ్బందులు ఉండవచ్చని,అలాంటివాటి గుర్తించి ఆ విభాగంలో పనిచేసేందుకు ముందుకు రావాల్సిందిగా నైస్ సంస్థ ప్రతినిధులతో కోరారు.ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాలలో నిరక్షరాస్యత,అవగాహన లోపం,మైనర్ వివాహాలు,పౌష్టికాహారం సరిగా తీసుకోకపోవడం,వివిధ జబ్బులకు సకాలంలో చికిత్సతీసుకోకపోవడం,మైనర్ వివాహాల వల్ల యుక్త వయసుకు ముందే గర్భం దాల్చడం,రక్తహీనత,తదితర కారణాలతో గిరిజనులు బాధపడుతు న్నారని తెలిపారు.గిరిజనుల ఆరోగ్యానికి సంబంధించిన లోపాలను గుర్తించేందుకుగాను నైస్ స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం సంతోషమని తెలిపారు.నైస్ సంస్థ తన సేవలందించేందుకు గాను ముందుగా చందంపేట మండలాన్ని పైలట్ మండలం గా తీసుకొని అక్కడ సమస్యలను అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ చెప్పారు. దేవరకొండ డిప్యూటీ డిఎంహెచ్ ఓ,మిర్యాలగూడ ఇన్చార్జి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవిని నోడల్ అధికారిగా నియమించడం జరుగుతుందని, డిటిడిఓ,చత్రు నాయక్,గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ లను సమన్వయ సమస్యల పరిష్కారానికి అధికారులుగా నియమిస్తున్నట్లు తెలిపారు.ఈ విషయంపై వారానికి ఒకసారి సమావేశమై చర్చించి తగు నిర్ణయాలు తీసుకోనెందుకు సమావేశం నిర్ణయించింది.గిరిజనులకు ఉత్తమమైన వైద్య సేవలు అందించడంలో వైద్య ఆరోగ్యశాఖ తో పాటు,మహిళ శిశు సంక్షేమ శాఖ,విద్య,ఇతర శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ చెప్పారు.రక్తహీనతతో పాటు,ఇతర అన్ని అంశాలపై పనిచేయాల్సిన అవసరం ఉందని,అలాగే ఆసుపత్రుల ద్వారా అందిస్తున్న సేవలను పై అధ్యయనం చేసి ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని గుర్తించి తెలియజేయాలని చెప్పారు.

ప్రత్యేకించి మానవ వనరులు,సామర్థ్యం పెంపుదల, అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి గిరిజనుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి నిలిపేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,పెద్దవూర స్పెషల్ ఆఫీసర్,గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ రవి,డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్,రిచ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రష్మీ,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి,నందికొండ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,ఇతర అధికారులు,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.అనంతరం జిల్లా కలెక్టర్ నాగార్జునసాగర్ ఏరియా ఆసుపత్రిని సందర్శించి ఆస్పత్రి వివరాలను, ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు తదితర వివరాలను డి సి హెచ్ డాక్టర్ మాతృ నాయక్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.



## భీమారం సూర్యాపేట రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయాలి

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి

వేములపల్లి ఆగష్టు 11(వాయిస్ టుడే): భీమవరం సూర్యాపేట రోడ్డును గాలికి వదిలేసిన ప్రజాప్రతినిధులు అధికారులు ఈ రోడ్డు సమస్యను పట్టించుకోకపోతే ప్రజా పోరాటాలు తప్పవు సిపిఎం మండల కార్యదర్శి పాదురి శశిధర్ రెడ్డి 15 సంవత్సరాలు కావస్తున్న రోడ్డు పూర్తి కాకుండా పనులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పైన చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు వర్షాలు వచ్చి ప్రజలు నడవలేని పరిస్థితిలో బస్సులు తిరగలేని పరిస్థితిలో భీమవరం సూర్యాపేట రోడ్డు పరిస్థితి గోరంగా ఉన్నది ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఈ రోడ్డు పూర్తి కాకముందే ఈ కాంట్రాక్టర్ ఏరియా దగ్గర రోడ్డు బట్టి అవి కూడా చేయకుండా గాలికి వదిలేస్తా వున్నాడు ఈ కాంట్రాక్టర్ పైన చట్టపరమైన చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతా ఉన్నాం ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించివేములపల్లి అడ్డరోడ్డు నుండి భీమారం బ్రిడ్జ్ వరకు రోడ్డు మారమాత్తులు తక్షణమే చేయాలని వారు కోరారు లేని ఎడలో అధికారులను గాని ప్రజాప్రతిని గాని ఈ రోడ్డున తిరగనియ్యమని చెప్పి ఆయన హెచ్చరించారు ప్రజల బాధలు పట్టించుకోలేని ప్రజాప్రతినిధులు అధికారులు అవసరమా అని ఆయన అన్నారు ఈ సమస్యను 14వ తారీకు లోపు పరిష్కరించకపోతే 17వ తారీఖు నాడు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా పెడతామని చెప్పి శశిధర్ రెడ్డి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో లింగయ్య వెంకటరమణ శ్రీహరి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నా రు



## వన మహొత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

హుజూర్ నగర్ ఆగస్టు 11 ( వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని మూడవ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహొత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఇంటికొక మొక్కని నాటాలని మొక్కలు నాటడం వలన భవిష్యత్తు తరాలకి నీడనిస్తుందని పర్యావరణాన్ని కాపాడుతుందని, దీనిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు ఆఫీసర్ అశోక్, ఆర్ పి మంజుల, మున్సిపాలిటీ ఉద్యోగులు విజయ్,జవాన్ వెంకటేశ్వర్లు వార్డు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



## లాభాల వాటా ప్రకటించాలని సంతకాల సేకరణ: సీఐటీయూ

రామకృష్ణాపూర్ ఆగస్టు 11 (వాయిస్ టుడే): ఆర్థిక సంవత్సరం సింగరేణి సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు ఈ మేరకు సోమవారం రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ సిబ్బంది నుంచి సంతకాల సేకరణ చేపట్టారు.అనంతరం ఏరియా హాస్పిటల్ డి వై సి ఎం ఓ డాక్టర్ ప్రసన్న కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ అధ్యక్షులు వెంకటస్వామి మాట్లాడుతూ ఇప్పటికే గత సంవత్సరం సాధించిన లాభాలు చెప్పాల్సి ఉండగా యాజమాన్యం మొండివైఖరి ప్రదర్శిస్తూ లాభాలు ప్రకటన చేయకుండా ఉండడం సరైనది కాదని అన్నారు.ఈ విషయంలో గుర్తింపు సంఘం లాభాలు అడగకుండా కేవలం 35శాతం వాటా అడగడం సరైన విధానం కాదన్నారు. లాభాలు ప్రకటించిన తర్వాతే 35 శాతం వాటా ప్రకటించాలన్నారు. గత సంవత్సరం లాభాల ప్రకటనలో తీవ్ర గందరగోళం ఏర్పడిందని, దానిపై కార్మికులు గుర్రుగా ఉన్నారని, వెంటనే సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించి ఆర్థిక పరిస్థితిని కార్మికులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ పసుపునుటి శ్రీకాంత్ ఉపాధ్యక్షులు వడ్లకొండఐలయ్య, జోరుకవెంకటేష్ ,నాగవల్లిశ్రీధర్, రంజిత్,ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు

### గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలి

### యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దు



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 12 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ పేడ మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో డ్రగ్స్ నివారణలో భాగంగా తనిఖీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కోహెడ ఎస్ఐ అభిలాష్, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం కిరాణా షాపులలో, టీకొట్లలో మరియు తదితర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా హుస్నాబాద్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆర్మీ సైనికుని సన్మానించిన బీజేపీ నాయకులు



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 12 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని "హర్ ఘర్ తిరంగా అభియాన్" కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పట్టణానికి చెందిన శమర్యాల వెంకట్ రెడ్డి 1987లో ఆర్మీలో చేరి, అనేక హొదాలో పని చేయగా, వారు ఈ దేశానికి చేసిన సేవలను గుర్తిస్తూ, గౌరవిస్తూ వారిని బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బీజేపీ నాయకులతో కలిసి వెంకట్ రెడ్డి శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి గౌ శ్రీ నరేంద్ర మోదీ గారు ధృడమైన సంకల్పం, నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాల ధైర్య సాహసాలు, దేశ ప్రజల ఉమ్మడి ఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సింధూర్ గొప్ప విజయం సాధించిందని తెలిపారు. మోదీ నాయకత్వంలో కొత్త సుసంపన్న, బలమైన, ఆత్మ నిర్భర భారత్ కు నిదర్శనం, ప్రతి పౌరుడికి గర్వకారణమన్నారు. వెంకట్ రెడ్డి 1987లో ఆర్మీలో చేరి ఆశ్వధళం, సిపాయి, లాస్ నాయక్, నాయక్ హొదాలో పని చేశారు. మొదటగా 1987లో గయాలో ట్రేనింగ్ పొంది, 1988లో జమ్మూ కాశ్మీర్ లోని నవసేరా సెక్టార్ లో , 1991 అరుణాచల్ ప్రదేశ్, 1993లో జమ్మూ కాశ్మీర్, వెస్ట్ బెంగాల్, వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించి, 2004లో రిటైర్మెంట్ అయ్యారని తెలిపారు. వారు ఈ దేశానికి చేసిన సేవలను కోనియాడుతూ, ధైర్యసాహసాలతో ఆ కాలంలో సైన్యంలో చేరడం గర్వకారణమైన విషయమని, వారికి కృతజ్ఞతలు తెలిపి, అభినందనలు తెలియజేశారు. దేశ సైన్యంలో పని చేసిన వారిని గౌరవించుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శి వడ్డెపల్లి లక్ష్మయ్య, బీజేపీ సీనియర్ నాయకులు బొనగిరి రవి, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, నారోజు నరేష్, రాజు, వర్షిత్, నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి: జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్

రామకృష్ణాపూర్ ఆగస్టు 11 (వాయిస్ టుడే) : భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రాముడు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలోసిపిఐ రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామడుగు లక్ష్మణ్ జిల్లా, కార్యవర్గ సభ్యులు ఇప్పకాయ లింగయ్య మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మేడ్చల్ లో ఈనెల 20 నుంచి 22 వరకు మహాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, మాజీ ఎంపీ పాల్గొంటారు. 33 జిల్లాల నుండి 600 మంది ప్రజాప్రతినిధులు పాల్గొంటారని, వివిధ అంశాలపై తీర్మాలు చేయడం జరుగుతుంది. అన్ని వర్గాల ప్రజలు మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌల్, నక్క వెంకటస్వామి ,కాదండి సాంబయ్య, మామిడి గోపి, మొండి పార్టీ ప్రజా సంఘాల నాయకులు గూమాస్ మల్లేష్, దేవానందం, కౌడగాని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ విజయవంతం

### డాక్టర్ వేణుగోపాల్ నాయక్

హుజూర్ నగర్ ఆగస్టు 11 ( వాయిస్ టుడే ప్రతినిధి): ఆగస్టు 11 నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా వివిధ అంగన్వాడి , ప్రాథమిక, ఉన్నతపాఠశాలలతో పాటుగా హుజూర్ నగర్ జూనియర్ కళాశాల యందు ఆల్బెండజోల్ 400, ఎం జి , మాత్రలను మింగించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు పిల్లలలో నులి పురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని తినే ఆహారం పేగుల్లోకి చేరినప్పుడు రక్తంలోకి చేరాల్సిన పోషకాలను నులిపురుగులే పీల్చుకోవడంతో చిన్నారుల్లో ఎదుగుదల నిలిచిపోయి రోగాల బారిన పడుతారనీ ఆకలి మందగిస్తుందని,ఇవి పేగులను ఆవాసంగా మార్చుకొని వేల సంఖ్యలో గుడ్లు పెట్టి మల విసర్జన ద్వారా బయటకొొచ్చి మట్టిలో కలిసిపోయిన గుడ్లు తీవ్ర వాతావరణాన్ని సైతం తట్టుకొని ఏండ్లతరబడి అలాగే ఉంటాయన్నారు. నులిపురుగుల నివారణకు గాను ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రలను ఒకటి నుండి రెండు సంవత్సరాలలోపు వారికి అరమాత్ర, 2 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్ర నమిలి మింగించడం జరుగిందని తెలియజేశారు. ఈరోజు మింగనటువంటి వారికి తిరిగి ఆగస్టు 18న మాపప్ డే కార్యక్రమం ద్వారా మింగించనున్నట్లు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ , పబ్లిక్ నర్సింగ్ అధికారి నూర్జహాన్ బేగం , ప్రధానోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాసు, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, సూపర్వైజర్ పద్మ ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ , ఉదయగిరి శ్రీనివాసు , రాజశేఖర్ ఆశాసీత,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ పట్టణంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక పర్యటన

### ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పలు హొటళ్లకు నోటీసులు అందజేసిన అధికారులు

వాయిస్ టుడే ప్రతిని ధి ఆగస్టు 12 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు ఈ తనిఖీలలో భాగంగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి జయరాం సిబ్బందితో కలిసి పలు హొటలలో వస్తువులను ఎక్స్పైరీ డేట్ ను పరిశీలించి గడువు తేదీ ముగిసిన డాల్డా నూనె ఇతర పదార్థాలు వాడవద్దని సూచించారు ఆహార పదార్థాలపై మూతలు కప్పి ఉంచాలని మరియు శుభ్రంగా ఉండాలని తలపై గ్యాపు చేతులకు గ్లౌజెస్ ఉపయోగించాలని తెలియజేశారు అంతేకాకుండా పట్టణంలోని పలు హొటలలో నూనెను రెండు మూడు రోజుల నుంచి ఉపయోగిస్తున్నారని తెలుసుకొని ఆ నూనెను తీసివేసి వేరే నూనెను మార్చాలని అంతేకాకుండా ప్రతిరోజు నూనెను మార్చాలని బగారా రంగులను వాడవద్దని తెలియజేశారు పట్టణంలో పలు హొటలలో ఆహార పదార్థాల కల్తీ జరుగుతుందని చాలా ఫిర్యాదులు వస్తున్నాయని దానిలోని భాగంగా ఈరోజు తనిఖీలు చేశామని తెలిపారు.



# అన్ని జిల్లాల్లో ఆయిల్‌పామ్ పరిశ్రమలు

వెంకటాపూర్: వచ్చే మూడేళ్లలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయిల్‌పామ్ కంపెనీలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. భారతదేశానికే పామాయిల్ సరఫరా చేసే రాష్ట్రంగా తెలంగాణ రాబోయే రోజుల్లో నిలవాలన్నారు. సోమవారం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి తుమ్మల ములుగు జిల్లాలో పర్యటించారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని ఇంచెర్ల గ్రామ శివారులో పామాయిల్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేశారు. అనంతరం ఇంచెర్ల ఎంఆర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. ములుగు జిల్లాలో ఇప్పటికే 5 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగులో ఉందని, కంపెనీ పూర్తయ్యేనాటికి మరో 5 వేల ఎకరాల్లో సేద్యం చేపట్టాలని సూచించారు. పదెకరాల సాగు భూమి కలిగిన ప్రతి రైతు కనీసం అయిదెకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేసుకుంటే నెలకు రెండుసార్లు ఆదాయం వస్తుందన్నారు. సాగు చేసిన నాలుగో ఏడాది నుంచి 30 ఏళ్ల వరకు ఆదాయం వస్తూనే ఉంటుందని చెప్పారు. ములుగు జిల్లాలోని కర్రెగుట్టలను సైతం పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లా వ్యవసాయ, ఐటీ కంపెనీలకు నెలవుగా మారనుందని తుమ్మల పేర్కొన్నారు.

# కాపర్ తీగ దొంగల అరెస్టు



భీమదేవరపల్లి: విద్యుత్తు నియంత్రికల్లోని కాపర్ తీగ చోరీ చేస్తున్న బండి కుమార్, బండి సతీష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు కాజీపేట ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి సోమవారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. కరీంనగర్ జిల్లా సైదాపూర్‌కు చెందిన సోదరులు బండి కుమార్, బండి సతీష్ 13 ఏళ్లుగా కాపర్ తీగ చోరీకి పాల్పడుతున్నారు. గతంలో రామగుండం, కేశవపట్నం మండలాల పరిధిలో దొంగతనం చేసి జైలుకు వెళ్లారు. అయిన వారిలో మార్పు రాకపోక కొంత కాలంగా హనుమకొండ జిల్లా పరిధిలోని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, వేలేరు, ధర్మసాగర్, ఐనవోలు, జనగామ జిల్లా చిల్పూర్ మండలం, సిద్దిపేట జిల్లా అంతక్కపేట, కరీంనగర్ జిల్లా హుజూరాబాద్, కేశవపట్నం మండలాల పరిధిలోని 27 వ్యవసాయ నియంత్రికల్లోని కాపర్ తీగ.. మూడు విద్యుత్తు మోటార్లను ఎత్తుకెళ్లారు. దొంగిలించిన 250 కిలోల కాపర్ తీగ, విద్యుత్తు మోటార్లను ములుకనూర్‌కు చెందిన రుద్రాక్ష తిరుపతికి విక్రయించి డబ్బులతో జల్సాలు చేసేవారు. సోమవారం ములుకనూర్ క్రాస్ రోడ్డులో స్థానిక ఎస్‌ఐ సాయిబాబు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టగా నిందితులు పోలీసులను చూసి ద్విచక్ర వాహనంపై పారిపోతుండగా పట్టుకుని విచారించగా దొంగతనాలను ఒప్పుకున్నారని ఏసీపీ తెలిపారు. చోరీ సొత్తును కొనుగోలు చేసిన రుద్రాక్ష తిరుపతిని అదుపులోకి తీసుకొని సొత్తు రికవరీ చేశారు. నిందితులను పట్టుకున్న ఎస్సై సాయిబాబు, కానిస్టేబుళ్లు మోహన్‌బాబు, రమేష్, సదానందం, కలీం, నాగేశ్వర్‌రావును ఏసీపీ అభినందించారు. ఎల్కతుర్తి వలయాధికారి పులి రమేష్, ఎస్సై ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# మహిళ మెడలో గొలుసు అపహరించిన నిందితుల పట్టివేత

తొర్రూరు: పంట చేలో ఉన్న మహిళ మెడలోనుంచి దుండగులు బంగారు గొలుసును అపహరించి పారిపోవడం, సినీఫక్కీలో గంటల వ్యవధిలోనే నిందితులను పట్టుకున్న ఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల పరిధిలో చోటుచేసుకుంది. తొర్రూరు మండలం మాటేడు గ్రామానికి చెందిన ముత్యం ప్రేమలీల, రాములు దంపతులు తమ భూమిలో పెసర పంట సాగుచేశారు. కోతుల బెడద ఎక్కువగా ఉండడంతో సోమవారం ఉదయం వారు కాపలా కోసం వచ్చారు. ఈ తరుణంలో ద్విచక్ర వాహనంపై ఇద్దరు యువకులు వచ్చి ఈ అడ్రస్ చెబుతారా అమ్మా అంటూ.. ప్రేమలీలతో మాటలు కలిపారు. ఆ వెంటనే ఆమె మెడలో ఉన్న సుమారు 3 తులాల బంగారు పుస్తెల తాడును లాక్కొని వాహనంపై దంతాలపల్లి వైపు పరారయ్యారు. కొద్దిదూరంలో ఉన్న ఆమె భర్త రాములు ఇది గమనించి పరుగున గ్రామంలోకి చేరుకున్నారు. దంతాలపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న తమ గ్రామానికి చెందిన మహిళా కానిస్టేబుల్‌కు చెప్పగా ఆమె వెంటనే అక్కడి పోలీసులకు సమాచారం అందించింది. వారు వెంటనే రోడ్డుపైన వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తరుణంలో పోలుమల్ల వద్ద పోలీసులను గమనించిన దుండగులు రోడ్డుపక్క నుంచి వ్యవసాయ భూముల్లోకి పరుగులు పెట్టారు. సమీపంలో ఒక కోళ్లఫారం వద్ద పొదల్లో నక్కారు. ఇది గమనించిన అక్కడి రైతు వీరు దొంగలని గుర్తించి ఇతర రైతుల సహకారంతో పట్టుకుని దేహశుద్ధి చేశారు. అప్పటికే అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. నిందితులు ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన వారిగా గుర్తించారు. నిందితుల వెనక ఇంకేమైనా ముఠాలు ఉన్నాయా అని పోలీసులు విచారిస్తున్నారు.

# మనిషికి జన్మనిచ్చేది అమ్మ అయితే పునర్జన్మ నిచ్చేది రక్తదాత

## జనచైతన్య ట్రస్ట్ ఉపాధ్యక్షుడు - పిల్లి. శివశంకర్



హుజూర్ నగర్ ఆగస్టు 11 ( వాయిస్ టుడే ప్రతినిధి) హుజూర్ నగర్ పట్టణంలో ఒక ప్రయివేట్ హిస్పిటల్ లో ఒక మహిళ కు రక్తం తక్కువగా ఉంది అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం కావాలి అని నాగుల్ మీరా జనచైతన్య ట్రస్ట్ నిర్వాహకులు అయినా పారా.సాయి, పిల్లి.శివశంకర్ లకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి జనచైతన్య ట్రస్ట్ ఉపాధ్యక్షుడు పిల్లి. శివశంకర్ ఏ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ డోనర్ కటారి లిఖిత్ తో మాట్లాడి, రక్తదానం చేపించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ ఉపాధ్యక్షుడు పిల్లి.శివశంకర్ మాట్లాడుతూ రక్తదానం చేయటం గొప్ప సంకల్పం అని ఎందుకంటే మనం రక్తాన్ని సృష్టించలేం దానం మాత్రమే చేయగలం ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండు మూడు సార్లు రక్తదానం చేయొచ్చు మీరు చేస్తున్న రక్తదానం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుంది ఈరోజు రక్తదానం చేసిన కటారి లిఖిత్ కి హృదయ పూర్వక అభినందనలు తెలుపుతున్నామని. రక్తదానానికి కులం లేదు రక్తదానానికి మతం లేదు అదేవిదంగా ప్రజలకు, యువతకు రక్తదానం చేయడం పట్ల ఇంకా అవగాహన కల్పిస్తూ, ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతాం అన్నారు.



# ప్రాజెక్ట్ సూపర్డెంట్ ఇంజనీర్ మల్లికార్జున రావుకు ఘన సన్మానం

## సన్మాన సభలో పలువురు ప్రాజెక్టు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు

నాగార్జునసాగర్ ఆగస్టు 11: నాగార్జునసాగర్ ప్రాజెక్టు సూపర్డెంట్ ఇంజనీర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున రావు కు ప్రాజెక్ట్ కార్యాలయంలో వివిధ కేటగిరీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రాజెక్టు సిబ్బంది,ఆయనకు ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు,నాగార్జున సాగర్ ప్రాజెక్టులో అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున రావు,శుక్రవారం సూపర్డెంట్ ఇంజనీర్ ఉన్నత బాధ్యతలు చేపట్టారు,ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్సీ కార్యాలయంలో,ఘనంగా సన్మాన సభ ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో వివిధ కేటగిరీలలో విధులు నిర్వహిస్తున్న,కార్యాలయం,సిబ్బంది,డ్యామ్ సిబ్బంది,ఎస్సీ మల్లికార్జునరావుకు పూల బొకేలతో,సాలువాతో ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో డ్యామ్ అధికారులు,మరియు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ధనం వృధా నిరుపయోగంగా ఓపెన్ జిమ్ములు

## లక్షలు వెచ్చించి దాని నిర్వహణ మాత్రం మూన్నాళ్ళ ముచ్చటైన?

## నిర్వహణ కాంట్రాక్టర్ ద? అధికారులద?

వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 12 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో గ్రామానికి చివరగా ప్రభుత్వ ధనం ఐదు లక్షలతో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసారు. ప్రజలు యువత ఆరోగ్య దృష్ట్యా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారు అంతవరకు బాగానే ఉన్నా దాని నిర్వహణ బాధ్యత మాత్రం ఎవరు పట్టించుకోవడం లేదు. నిర్వహణ ఎవరు పట్టించుకోకపోవడంతో చెట్లు గడ్డిపొదలతో నిండిపోయింది. ప్రస్తుతం ప్రజా దనముతో నిర్మించిన ఓపెన్ జిమ్ దుర్వినియోగం అవుతుందని, ఓపెన్ జిమ్ బాధ్యత ఎవరిది అధికారులదా లేక నిర్మించిన కాంట్రాక్టర్ దా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఓపెన్ జీమ్ నిర్వహణ బాధ్యత తీసుకొని ప్రజలకు ఉపయోగపడంగా చూడాలని కోరుతున్నారు.హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఐదు లక్షలు వెచ్చించి ఓపెన్ జిమ్ నిర్మించారు. కానీ దాని నిర్వహణ బాధ్యత ఎవ్వరు తీసుకోవడం లేదు. కనీసం గ్రామపంచాయతీ సిబ్బంది కూడా వాటి వైపు కన్నెత్తి చూడడం లేదు వాటి చుట్టూ గడ్డి అలం మరియు నీళ్లు పేరుకుపోయి దోమలు తాండవం చేస్తున్నాయి అయితే కాంట్రాక్టర్ జిమ్ నిర్మించారు సరే కానీ వాటి నిర్వహణ బాధ్యత మరి ప్రభుత్వం ఎవరికప్ప చెప్పింది గ్రామ పంచాయతీగా లేదా కాంట్రాక్టర్ గా ఇకనైనా ప్రభుత్వం స్పందించి అధికారులు మరియు రాజకీయ నాయకులు ఓపెన్ జిమ్ములు నిర్మించే సందర్భంలో వాటి నిర్వహణ ఎవరు చూసుకుంటారు నిర్ణయించిన తర్వాతే ఓపెన్ జిమ్ములను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు ప్రజాధనం వృధా కాకుండా కాపాడాలని హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అపార్ట్‌మెంట్‌లో పట్టపగలు చోరీ



ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం నగరంలోని బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్‌లో పట్టపగలు చోరీ జరిగింది. రెండో పట్టణ సీఐ కథనం మేరకు.. నెలనెలా.. వెన్నెల నిర్వాహకుడు కె.దేవేంద్ర బొమ్మరిల్లు నాలుగో ఫ్లోర్‌లో నివాస ఉంటున్నారు. ఇటీవల ఆయన భార్య, విశ్రాంత ఉపాధ్యాయురాలు ఝాన్సీ అమెరికా వెళ్లారు. దేవేంద్ర సోమవారం ఉదయం 11గంటల ప్రాంతంలో ఓ మిత్రుని ఇంటికి భోజనం చేసేందుకు వెళ్లారు. మధ్యాహ్నం 12గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు నేరుగా అపార్ట్‌మెంట్‌లోని ఆయన ఇంటి ముందున్న గేటు, తలుపులు పగలగొట్టి లోనికి చొరబడ్డారు. బీరువాను తెరిచి 18 తులాల బంగారం, నగదు, డాలర్లు, ఇతర వస్తువులను అపహరించుకొని వెళ్లారు. మధ్యాహ్నం 2:30 గంటల ప్రాంతంలో పనిమనిషి చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ బృందాలతో తనిఖీలు చేపట్టారు. సీసీ కెమెరాలను పరిశీలించి కేసు దర్యాప్తు చేపట్టారు.



# రైతు భీమా పథకం కొత్త దరఖాస్తులు స్వీకరణ

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-11 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం కాట్న పెల్లి, గర్రెపల్లి, చిన్న కల్వల, రెబల్దేవ్ పల్లి, సుద్దాల, చిన్న బొంకూర్ పలు గ్రామాలలో సోమవారం రైతు బీమా పథక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఈవో మాట్లాడుతూ, రెండు వేల ఇరవై ఐదు రెండు వేల ఇరవై ఆరు సంవత్సరానికి గాను,ఆగస్టు పదమూడు వరకు దరఖాస్తులకు తుది గడువుగా నిర్ణయించరని, ఈ పథకం కింద రైతులకు ఎలాంటి ప్రీమియం భారం లేకుండా, దురదృష్టవశాత్తు రైతు మరణిస్తే వారి కుటుంబానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం అందజేస్తారు. కొత్తగా అర్హులైన రైతులు, ఇప్పటివరకు ఈ పథకంలో నమోదు కానివారు, స్థానిక ఏఈఓ ఏఈవో కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని ఏఈఓలు తెలిపారు.గతంలో ఈ పథకంలో ఉన్న రైతులు తమ వివరాలను సరిచూసుకొనుటకు పన్నెండవ తేదీ. ఈ కొత్త మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిందని దీని ప్రకారం ఆగస్టు పద్నాలుగు నుండి పథకం అమలులోకి వస్తుందని తెలిపారు.ఈ రైతు బీమా నమోదు కార్యక్రమంలో ఏఈఓలు గర్రెపెల్లి సౌమ్య, కట్నపెల్లి పద్మ, మియాపూర్ చిన్న బొంకూర్ , రెబ్బల్ దేవ్ పల్లి రవితేజ, ప్రశాంత్, స్వప్న, రాజులు పాల్గొన్నారు.

# నిస్వార్ధ సేవే మా లక్ష్యం

## ముప్పై ఒకటవ సారి రక్తదానం : మడ్డి సాయి కిషోర్ గౌడ్





సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-11 వాయిస్ టుడే: పెద్దపల్లి జిల్లా ముత్తారం గ్రామానికి చెందిన లక్ష్మి అనే పేషెంట్ కి ప్రతిమ హాస్పటల్ లో బ్రెయిన్ సర్జరీ అవసరం నిమిత్తం వారికి అరుదైన ఓ నెగటివ్ రక్తం అవసరం అని వై కే ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా స్పందించిన సాయికిషోర్ గౌడ్ ప్రతిమ హాస్పటల్ బ్లడ్ బ్యాంక్ లో ముప్పై ఒకటవ సారి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు.ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు వై కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు కండెం సురేష్ గౌరవ అధ్యక్షులు విజేందర్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ పలువురు సాయికిషోర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు...

# మెరుగైన రవాణా సదుపాయాలతోనే గ్రామాల అభివృద్ధి

## ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-11వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం కదంబాపూర్ గ్రామంలోని రాజీవ్ నగర్ నుంచి కాల్వ శ్రీరాంపూర్ రహదారి వరకు కోటి యాభై లక్షల సీఆర్‌ఆర్ గ్రాంట్ నిధులతో నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెరుగైన రవాణా సదుపాయాలు ఉంటేనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అనంతరం కదంబాపూర్ గ్రామంలోని రాజీవ్ నగర్ నుంచి కాల్వ శ్రీరాంపూర్ ఆర్ అండ్ బీ రహదారి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్లను అనుసంధానం చేయడం ద్వారా గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్నట్టు చెప్పారు. నెలరోజుల్లోగా ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే, కదంబాపూర్ లోని వివేకానంద విగ్రహం నుంచి కనుకుల చౌరస్తా వరకు బిటి రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు చేసినట్టు తెలిపారు. త్వరలోనే ఈ రోడ్డు మంజూరు చేయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలక సతీష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు దన్నాయక్ దామోదర్ రావు, పన్నాల రాములు, మాజీ సర్పంచ్ కోడెం అజయ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్థిక సాయం అందించిన లోకల్ ఆటో అన్నలు

హుజూర్ నగర్ ఆగస్టు 11 (వాయిసుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని 11వ వార్డుకు చెందిన ఆటో డ్రైవర్ వల్ల బదాస్ సునీల్ గత శనివారం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి ఐ ఎన్ టి యు సి అనుబంధ ఫ్రెండ్స్ ఆటో యూనియన్ ఓనర్స్ మరియు డ్రైవర్స్ కలిసి సోమవారం నాడు 10,000 వేల ఆర్థిక సహాయం మరియు 50 కిలోల బియ్యం భార్య వల్లభదాస్ జేష్మ కి అందజేశారు ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగని నాగన్న గౌడ్ మాట్లాడుతూ సునీల్ కుటుంబానికి అండగా ఉంటామని వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని వారికి అండగా ఐ ఎన్ టి యు సి యూనియన్ ఉంటుందని అన్నారు ఈకార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి హుజూర్ నగర్ మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి అనుబంధం ఫ్రెండ్స్ లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు కేశరాజు గోపి ఉపాధ్యక్షులు జక్కుల కృష్ణ ప్రధాన కార్యదర్శి చెడపొంగు సాయి కోశాధికారి షేక్ లతీఫ్ కార్యవర్గ సభ్యులు జాంగిర్ రాజశేఖర్ సోను వినయ్ నరేష్ రఫీ తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.